RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

| కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:70 | ఎడిటర్. బి. వెంకన్న | బుధవారం,జూన్25,2025 | పేజీలు:12 వెల: రూ.5/- |
|---|---|---|---|---|---|

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి......

2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

## నేటి నుంచి ఆషాఢ
# మాసం బోనాలు



### గోల్కొండ అమ్మవారికి మొదటి బోనం

**తెలంగాణ పత్రిక బ్యూరో:** ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు నేటి నుండి గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారంభం కానున్నాయి.జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు.జూలై 20న పాతబస్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూహిక ఘటాల ఊరేగింపు,తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి.ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.ఉత్సవాల్లో భాగంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది.కాగా,ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా,కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమితమవుతోంది. గోల్కొండ జగదాంబ అమ్మవారితో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ తల్లికి నిషా క్రాంతి బంగారు బోనాన్ని సమర్పించనుంది.విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లికి జోగిని శ్యామల బంగారు బోనాన్ని ఎత్తనుండగా,మరో జోగిని అవికా పెద్దమ్మతల్లి,చార్మినార్,లాల్ దర్వాజా అమ్మవార్లకు బంగారు బోనాలు ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ నిర్వహకుల ద్వారా సమర్పించనున్నారు.

## మూడు నెలల్లో గ్రామపంచాయతీ
# ఎన్నికలు నిర్వహించాలి...

### హైకోర్టు







**తెలంగాణ పత్రిక బ్యూరో:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు.గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా,ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది.సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది.ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం.ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు.రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు.ప్రస్తుతం ఆనిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి.లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్

➤ మిగతా 2వ పేజిలో..

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ,జూన్25 :** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్ర మంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు.

## మహిళల బ్యాంకు ఖాతాల్లో ఏటా రూ.30,000



**తెలంగాణ పత్రిక బ్యూరో** తెలంగాణ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్థిక సాయం అందించే దిశగా కసరత్తు చేస్తోంది.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల బ్యాంకు ఖాతాల్లో ఏటా రూ.30,000 జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఈ పథకం కింద నెలకు రూ.2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సహాయం అందించనున్నారు. 55 ఏళ్లలోపు వయస్సు ఉన్న, పింఛను పొందని తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను ఈ పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.ఈ పథకం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించడంతో పాటు,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.త్వరలో గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో,ఈ ఎన్నికలకు ముందే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు,వారిని ఆర్థికంగా స్వావలంబనగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



**హైదరాబాద్, జూన్25** తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ బెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ

➤ మిగతా 2వ పేజిలో..


## కోమటిరెడ్డిని కలిసిన సమాచార కమిషనర్



**హైదరాబాద్,జూన్25 :** సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రియాంక రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు వెల్లడించారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



**సిద్దిపేట, జూన్25 :** బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి
- యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూన్25 :** డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

➤ మిగతా 2వ పేజిలో..

## రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ



**హైదరాబాద్, జూన్25 :** స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

- ఎరువుల సరఫరా పై కంపెనీ డీలర్లతో సమీక్షించిన.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 25**
రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు.ఇట్టి సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి కృషితోనే దశాబ్దాల కల సాకారం

**జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి 17.50 కోట్లు మంజూరుకు జీవన్ రెడ్డి కృషి.**

**సంప్రదాయ ఆదివాసీ డప్పు చప్పుళ్ళతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి జగన్నాథపూర్ ప్రజల కృతజ్ఞత.**



**రాయికల్ మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 25**
రాయికల్ మండలం జగన్నాథ పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి రూ.17.50 కోట్లు మంజూరు చేయించడం పై జగన్నాథపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గిరిజనులు కృతజ్ఞత తెలిపేందుకు జగిత్యాల తరలివచ్చా రు. సంప్రదాయ డోలు చప్పుళ్ళతో జగిత్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.గతంలో ఎంతమందికి మోర పెట్టుకున్న మా మోర ఆలకించలేదు.మాకు భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే గతంలో బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, నిర్మాణం పూర్తి చేయించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చిన ఇళ్లు మాత్రమే ఉన్నాయని, ఏ ప్రభుత్వం కూడా ఇల్లు మంజూరు చేయలేదు.ఎన్నో ఏళ్లుగా మీ వెంటే ఉన్నాం భవిష్యత్ లో సైతం జీవన్ రెడ్డి వెంటే ఉంటాం అని నినదించారు.దశాబ్దాల మా కల జీవన్ రెడ్డితోనే సాధ్యమైంది అన్నారు.జీవన్ రెడ్డి కి రుణ పడి ఉంటాం అని గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదవర్గాలైన ఆదివాసీ లతో ఇరవై ఏళ్లుగా అనుబంధం ఉంది.తాగు నీటి సమస్య ఉందని నా దృష్టికి తీసుకు వస్తె పైపులు వేసి, సమస్య పరిష్కరించిన.ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకు వస్తె స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన.2014 లో రాష్ట్రంలో టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ బోర్నపల్లి వంతెన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయాలని కేసీఆర్ కు విన్నవించి 70 కోట్లు మంజూరి చేయించిన.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని
సీ ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజల స్థితిగతుల పై పూర్తి అవగాహనతో అప్పటికప్పుడు నిధులు మంజూరు చేశారు.

వంతెన నిర్మాణంతోపాటు బీ టి రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేశారు.వచ్చే ఏడాది వరకు వంతెన నిర్మాణం పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.మీ బిడ్డగా భావించి, ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.దశాబ్దాల కల సాకారం పై హర్షం వ్యక్తం చేస్తున్నాను.భవిష్యత్ లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు తో పాటు, మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.రేవంత్ రెడ్డి పాలనలో ఏక కాలంలో పంట సాగు సమయంలో రైతు భరోసా అందించి, చరిత్ర సృష్టించారు.ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను.గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి...

**మొదటిపేజీ తరువాయి..** వాదనలు వినిపిస్తూ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు.ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ,ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు.ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక,ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు.దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున,ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ,రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

## శుభాన్షు శుక్ల ఆక్సియం 4 మిషన్ ను వీక్షించిన విద్యార్థులు



**సిరిసిల్ల టౌన్ జూన్ 25 (తెలంగాణ పత్రిక)**
భారతదేశానికి చెందిన శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఆక్సియం 4 మిషన్ 28 గంటల ప్రయాణాన్ని బుధవారం ప్రారంభించగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా సిరిసిల్ల కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు వీక్షించారు.
ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు కార్యక్రమం వివరాలు వివరిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంచేలా అవగాహన కల్పించారు. అనేక వాయిదాల తరువాత భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రముతో యాక్సియం 4 మిషన్ బుధవారం ఫ్లోరిడాలోని నాసా కెన్నడి అంతరిక్ష కేంద్రం నుండి ప్రారంభించబడింది. మిషన్ నుండి తన మొదటి సందేశం ద్వారా శుక్ల మాట్లాడుతూ ఇది తన ప్రయాణం ప్రారంభం కాదని భారత దేశ మానవ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మోతిలాల్, సైన్స్ ఉపాధ్యాయులు పాకాల శంకర్ గౌడ్, పూల సరిత, భూక్య హాజు,ఆకుల శ్రీహరి, స్టాఫ్ సెక్రటరీ కుమ్మరి మల్లేశం, దేవత ప్రభాకర్ సమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సూర్య కళ, రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంలో కల్తీ

**టిఆర్జియస్ రాష్ట్ర అధ్యక్షులు దీరావత్ రవి నాయక్**



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 25:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులు ద్వారా పేదలకు ఉచిత పంపిణి చేస్తున్న సన్న బియ్యంలో కల్తీ జరుగుతుందని రవినాయక్ విమర్శిస్తూ బుధవారం స్థానిక మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ షాపులద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వ పెద్దలు పథకం ఆరంభంలో గొప్పలు చెప్పుకున్నారు కానీ నేడు సన్న బియ్యం పథకం ద్వారా అందిస్తున్న బియ్యంలో నాణ్యత లోపించిందని తీవ్రంగా విమర్శిస్తూ పేదలకు కల్తీ బియ్యం ఇవ్వడంతో అ బియ్యం తినడానికి అనుకూలముగా లేనటువంటి పరిస్థితి నెలకొన్నదని అలాగే సన్న బియ్యంలో పురుగులు రావడం,అన్నం సరిగా లేకపోవడం జరుగుతుందని తెలియజేస్తూ ఈ పరిస్థితిలో పేద ప్రజలు బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేసి తినవలసిన పరిస్థితి ఏర్పడుతుందని,సన్నబియ్యం పథకంలో ఈ అవినీతి కారణంగా నాణ్యమైన బియ్యం ప్రజలకు అందడం లేదని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి నాణ్యమైన బియ్యం పేదలకు అందజేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా సివిల్ సప్లై కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలియజేస్తూ సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో టి.ఆర్.జి.ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్, జిల్లా నాయకులు చిట్టి బాబు, నాగునాయక్,రవీందర్,అనిల్ నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారుల నుంచి లంచం తీసుకునే దారిద్ర్యం నాకు లేదు : జమీర్అహ్మద్ఖాన్

**బెంగళూరు, జూన్25 :** పేదలకు కేటాయించే ఇళ్ల లబ్ధిదారులనుంచి లంచం తీసుకునేంతటి దరిద్రం తనకు రాలేదంటూ.. గృహ నిర్మాణశాఖ మంత్రి జమీర్అహ్మద్ఖాన్ మండిపడ్డారు. బెంగళూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లబ్ధిదారుల నుంచి తాను లంచం తీసుకున్నట్టు నిరూపిస్తే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తానన్నారు. తన శాఖలో అవినీతికి తావు లేదన్నారు. ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఆరోపణలపై విచారణ జరుపుతామని, ఎమ్మెల్యేతోనూ మాట్లాడతానన్నారు. బీఆర్ పాటిల్ ఎక్కడా మంత్రి లంచం తీసుకున్నారని ఆరోపించలేదన్నారు. ఏ పంచాయతీలోనైనా అటువంటి సంఘటన జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ తన రాజీనామా కోరారని, అయితే లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే తానే పదవి వదులుకుంటానన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

.................................

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

**మొదటిపేజీ తరువాయి..** రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ుఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

**మొదటిపేజీ తరువాయి..** అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి......

**రైతు మరణానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**మృతుని కుటుంబానికి నష్టపరిహారం అందించాలి బంధువుల డిమాండ్...**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 25 :-**
ఆదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలం లింగట్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది తన చేనులో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి సాబ్లె సుభాష్ (35) అనే యువరైతు మృతి చెందాడు పత్తి పంటలోని కలుపు తీస్తున్న క్రమంలో కిందికి వేలాడవుతున్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు..అతని పొలంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని, బుధవారం రోజు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని బంధువులు ఆరోపించారు.. రైతు మరణానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,మృతుని కుటుంబానికి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు..

# అన్ని అత్యవసర పరికరాలు అందుబాటులో ఉండాలి.

**అత్యవసర వాహనాల తనిఖీల్లో క్వాలిటీ కంట్రోలర్ కిషోర్.**




**ఏటూరు నాగారం (ములుగు) జూన్ 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**
అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన వెంటనే గుర్తుకు వచ్చేది ఆపద్బాంధవు అంబులెన్స్ అని అత్యవసర సేవలు బాధితులకు ప్రథమ చికిత్స అందించే పరికరాలు మందులు ప్రాణ వాయువు ఆక్సిజన్ అన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ క్వాలిటీ కంట్రోలర్ కిషోర్ 108,102 బుధవారం రోజున ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన వాహన తనిఖీల్లో సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 102 108 వాహనాల్లో ఉన్న అన్ని పరికరాలను పరిశీలించి కాలం చెల్లిన మందులను ముంచుకోరాదని బాధితుల నుండి సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న అనంతరం కావలసిన ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. అలాగే వాహనాల రికార్డ్స్ ని పరిశీలించి పైలెట్లు అందరూ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని మెడికల్ టెక్నీషియన్ లందరికీ ప్రథమ చికిత్సలు అందించే మందులు అన్ని పరికరాలు ఎల్లవేళలా వర్కింగ్ కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డమీద శ్రీనివాస్ ముదిరాజ్



**తెలంగాణ పత్రిక/ కొల్చారం/తిరుమల**
శ్రీవారిని దర్శించుకున్న పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామం చెందిన గడ్డమీద శ్రీనివాస్ ముదిరాజ్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని బుధవారం రోజు దర్శనం చేసుకున్నారు అలాగే వారితోపాటు పోతంశెట్టిపల్లి గ్రామం చెందిన రాజు ముదిరాజ్ దుర్గాప్రసాద్ ముదిరాజ్ ఉన్నారు ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ ముదిరాజ్ రాజు ముదిరాజ్ దుర్గాప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి స్పోర్ట్స్ స్కూల్ లో జిల్లాస్థాయి ఎంపికలు.



**సంగారెడ్డి జూన్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**
ఆదిలాబాద్ అకింపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కోసం జిల్లా ఎంపికలు సంగారెడ్డిలోని అంబేద్కర్ గ్రౌండ్లో బుధవారం నిర్వహించారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి కాసిం బేగ్ పోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు రన్నింగ్ లాంగ్ జంప్ పోటీలు జరిగాయి. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. విద్యార్థులు స్పోర్ట్స్ ఆటలతో కాకుండా చదువులో కూడా మెరుగైన మార్కులు సాధించడం ముఖ్యమని కాసిం బేగ్ తెలిపారు. రన్నింగ్ లాంగ్ జంప్ వంటి ఐజం పోటీలలో కనపరిచినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల పట్ల ఆసక్తి కనబరుచుకుని తోటి విద్యార్థులు కూడా ఆటలు ఆడడం ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రతి గవర్నమెంటు స్కూల్లో ఆటలా టీచర్ మరియు స్పోర్ట్స్ టీచర్ ఉండాలని ప్రైవేట్ స్కూల్లో గాని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్పోర్ట్స్ టీచర్స్ ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానం.



**మునగాల : జూన్ 25 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**
అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాథ వృధాశ్రమం లో మంగళవారం అమావాస్య సందర్బంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు రాజు దేశ్ పాండే ఆదేశానుసారము రాష్ట్ర అధ్యక్షులు బేతవోలు గురుస్వామి వివిఆర్ జిల్లా అధ్యక్షులు సత్యానారాయణ సూచనలతో బరాడి రాము సునీత దంపతుల ద్రవ్య సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సమితి ప్రెసిడెంట్ వంగవీటి నాగరాజు, కార్యదర్శి స్వామి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని కృష్ణ, ఉప కార్యదర్శి వెంకటేష్, మరియు తోట రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

**ఘనంగా రైతు భరోసా విజయోత్సవ సంబరాలు...**

**హర్షం వ్యక్తం చేసిన మండల రైతన్నలు, నాయకులు..**

**మల్యాల, జూన్ 25(తెలంగాణ పత్రిక)**
గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9 కోట్ల నగదు బదిలీ చేయడం హర్ష వ్యక్తం చేసిన రైతులు మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటాడుతూ.. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సీఎం రేవంత్, ఎమ్మెల్యే చొప్పదండి మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మం డల కేంద్రం లో టపా



కులు కాల్చి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ చిరంజీవి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎం



పీపీ దారం ఆదిరెడ్డి, తక్కలపల్లి పిఎసిఎస్ చైర్మన్ తోట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, శనిగరపు తిరుపతి, వెల్మ లక్ష్మా రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, మరాటి గంగారెడ్డి, నరసింహారెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, జంగిలి హనుమంతు, నక్క అనిల్, బక్క శెట్టి శ్రీనివాస్, నాగులపేట సంజీవ్, వీరభత్తిని పృథ్వీరాజ్, ఎండి. ఇమామ్, బాలే శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్, కోరెపు వెంకటేష్, బండి రవి, కంటే అరుణ్, కొండ బత్తిని అనిల్, కటకం వినయ్, కంచర్ల లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం రద్దీగా ఉండే ప్రధానరహదారి మధ్యలో గుంతలు

**గుంతలమయంగా నల్లగొండ రోడ్డు..!**

**గుంతల రోడ్డుపై ప్రమాదాలు.!!**

**కొడిమ్యాల జూన్ 25.(తెలంగాణ పత్రిక)**
కొడిమ్యాల మండలంలోని నల్లగొండ ప్రధాన రహదారిపై ప్రమాదకర గుంతలు వేములవాడ నుండి జగిత్యాల వెళ్లే ప్రధాన రహదారి నల్లగొండ వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల మయంగా మారడంతో నిత్యం వాహన దారులను. తీవ ఆందోళనకు గురి చేస్తున్నాను నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మధ్యలో గుంతలు ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయం భయంగా వెళ్లే పరిస్థితి నెలకొంది ముఖ్యంగా రాత్రివేళల్లో అయితే తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఈ గుంతలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆంధ్ర ఆందోళన చెందుతున్నామని



నిత్యం అటుగా వెళ్లే వాహనాదారులతో పాటు రాజన్న ఆలయానికి వచ్చే భక్తులు చెబుతున్నారు అదే సమయంలో రాత్రి వేళల్లో ఇక్కడ ప్రమాదానికి గురవుతున్నారని నల్లగొండ వాసులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా రాబోయే వర్షాకాలంలో వాన పడితే రోడ్లపై నీరు నిలిచి గుంతలు ఎక్కడ ఉన్నాయో కనబడక ద్విచక్ర వాహనదారులు పడిపోయి ప్రమాదానికి గురై గాయాలైన సంఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ



అధికారులు స్పందించి రోడ్డుపై ఇబ్బందికరంగా మారిన గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు గుంతలో నీరు నిలువ ఉండడంతో దోమలు ఈగలు చేరే వ్యాధులు తమకు ప్రభలే అవకాశం ఉందని గుంతలు పడిన రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులు గుంతలను పూడ్చివేసి ప్రమాదాలను నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పాతూరు గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**అల్లపల్లి మండల ప్రాథమిక**

**వైద్యులు డాక్టర్ సంఘమిత్ర**

**తెలంగాణ పత్రిక:జూన్ 25:**
అల్లపల్లి మండలం:మండల పరిధిలో మర్కోడు సబ్ సెంటర్ లోని పాతూరు గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు.అల్లపల్లి మండల ప్రాథమిక వైద్యులు డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ పాతూరు గ్రామంలో ఆశా వర్కర్లు హెల్త్ అసిస్టెంట్లతో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి జ్వరాలు ఉన్నవారికి డెంగ్యూ పరీక్షలు మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు మొత్తం 54 మంది పేషెంట్లకు జ్వరం ఉండగా డెంగ్యూ మలేరియా పరీక్షలు చేశామని అన్ని నెగిటివ్ గానే ఉన్నాయని తెలిపారు వర్షాకాలంలో జ్వరాలు ఎక్కువగా వస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలు లేకుండా ముందుకు వెళ్ళవచ్చు అని తెలిపారు ఇంటి



చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలం వస్తున్నందున దోమల నివారణకు ఇంటి చుట్టూ నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీటి నిల్వ ఉంటే దోమల వల్ల మనకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని డ్రైడే ఫ్రైడే మీద



అవగాహన కల్పించామని తెలియజేశారు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఆశ వర్కర్లకు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం అందించి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ రమాదేవి,హెల్త్ అసిస్టెంట్లు నరేష్, శ్రీధర్ బాబు, ఆశా వర్కర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలేరు లో కామ్రేడ్ రాజ్ సింగ్ సంతాప సభ

**ఘనంగా విప్లవ జోహార్లు అర్పించిన ఐ ఎఫ్ టి యు,ప్రజా సంఘాల నాయకులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక)**
కామ్రేడ్ రాజ్ సింగ్ ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ సభ్యులు.పంజాబ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి.కామ్రేడ్ రాజ్ సింగ్ స్వరాష్ట్రమైన పంజాబ్ లో జూన్ 23 న అనారోగ్యంతో అమరులయ్యారు.రివిజనిస్టు,సంస్కరణవాద రాజకీయాలకు ప్రత్యామ్నాయం విప్లవ కార్మిక సంఘమేనని అందుకు ఐ ఎఫ్ టి యు ను 1978 గౌహతిలో స్థాపించిన నాయకులలో కామ్రేడ్ రాజ్ సింగ్ ఒకరుగా ఉన్నారు. పంజాబ్ రాష్ట్రంలో భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ముఖ్యంగా,బీ ఓ సీ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు కు కార్మికుల చెమట చుక్కల(సెస్సు)ద్వారా జమ అవుతున్న కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు ఇతర అవసరాలకు కాకుండా కార్మిక సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని,వారి పిల్లల చదువులకు,పెళ్లిళ్లకు, కాన్పులకు,ప్రమాదం శాత్తున,సహజ మరణం చెందిన కార్మిక కుటుంబాలకు సంక్షేమం కోసమే బోర్డ్ డబ్బులను ఖర్చు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలను నిర్మించి,బీ ఓ సీ కార్మికులకు లక్షల రూపాయలను అందే విధంగా పోరాడిన గొప్ప విప్లవ కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్ రాజ్ సింగ్ అని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ కొనియాడారు.కామ్రేడ్ రాజ్ సింగ్ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ముఖ్యంగా రైతులకు వ్యతిరేకమైన 3 రైతు చట్టాలను,4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాడని జనార్ధన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు యెలగంధుల సిద్దులు, వద్దేపల్లి



బాలరాజు,సుంచు రాములు, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్,బేజాడి కుమార్,ఆర్.సీత,చిర బోయిన రాజయ్య, మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో రైతు నేస్తం భరోసా విజయోత్సవ సభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం

**మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి**

**కొడిమ్యాల జూన్ 25.తెలంగాణ పత్రిక. .**
కొడిమ్యాల మండల వివిధ గ్రామాల రైతు వేదికలలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ఆధ్వర్యంలో ఈ రోజు రైతు నేస్తం మరియు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా విజయోత్సవ సభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం రైతులతో పూడూరు, తిర్మలాపూర్,కోడిమ్యాల రైతు వేదికలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.సునీత ,మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, పూడూరు నోడల్ అధికారి ఎంపీ ఓ. వెంకటేశ్వర్లు, పాక్స్ చైర్మన్ లు బండ రవీందర్ రెడ్డి, పోలు రాజేందర్ , ఏఎంసి వైస్ చైర్మన్.గడ్డం జీవన్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏ ఈ.శ్రీనాథ్,ఏఈఓ లు రాజేష్, గ్రీష్మ, సృజన, ఇన్చార్జ్ ఏటీఎం. పద్మ, ఐకెపి సీసీలు వీర కుమార్, మంగ, స్వరూప,మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు,మహిళ రైతులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్య బాబు జన్మదిన వేడుకలు.



**కోదాడ : జూన్ 25 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ).**

కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య ముద్దు బిడ్డ పైడిమర్రి సత్యబాబు జన్మదిన వేడుకలు ఆర్యవైశ్య, అవోపా, వాసవి క్లబ్, స్వర్ణభారతి, ఐవిఓ ఆధ్వర్యంలో కోదాడలోని జిపెప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాల బాట పట్టిన రాజకీయ దురంధరుడు,స్నేహశీలి,నిగర్వి,ప్రజా సమస్యల పట్ల స్పందించే మానవతావాది పైడిమర్రి సత్యబాబు అన్నారు. ఎస్ఎస్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాలలో రాణించాలన్నారు. సత్య బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పైడిమర్రి నారాయణరావు,వెంకట నారాయణ ,చల్లా ప్రకాశం, వంగవీటి శ్రీనివాసరావు, గరిణే శ్రీధర్, ఇమ్మడి రమేష్, యాద సుధాకర్ రావు కొండ్లె రవి కుమార్, అవోపా బాధ్యులు ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, గుప్తా ,వాసవి క్లబ్ అధికారులు చల్లా విజయ శేఖర్ ,ఇమ్మడి సతీష్ బాబు, చల్లా లక్ష్మీ నరసయ్య, పైడిమరి సతీష్, పత్తి నరేందర్, జల్లా జనార్ధన్ రావు, స్వర్ణ భారతి ట్రస్ట్ బాధ్యులు నీలా సత్యనారాయణ, గాదంశెట్టి శ్రీనివాసరావు,ఓరుగంటి కిట్టు, డోగుపర్తి హైమావతి,ఐ వి వో బాధ్యులు గుండా మధుసూదన్, షేక్ రహీం, జగిని ప్రసాద్ , బెలిదే భరత్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి సత్యబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ విద్యా పురస్కారం అందుకున్న డా.రామకృష్ణ

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక)జూన్ 25**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం,నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. పోట్రు. రామకృష్ణ అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు.వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో బుధవారం ఏఎస్ రావు నగర్ రెసిడెన్సి కమ్యూనిటీ హాల్,ఈసీఐఎల్ హైదరాబాద్ లో జరిగిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ ఈ పురస్కారం ను దీపాలి,శిరీష మోను వంటి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. రామకృష్ణ విద్యారంగంలో చేసిన విశేష కృషికి గాను ఈ పురస్కారం లభించింది.రామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజం లో ఉపాధ్యాయ పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. తనకు అంతర్జాతీయ విద్యా పురస్కారం అందచేసినందుకు వరల్డ్ చారిటి వెల్ఫేర్ ఫౌండేషన్ డిల్లీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.రామకృష్ణ ఇప్పటివరకు రెండు గౌరవ డాక్టరేట్లతో పాటు ప్రభుత్వ విభాగంలో 2014 మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2015 ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2018 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా స్థాయి పురస్కారం,




2019 తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం,2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి గ్రీన్ ఛాంపియన్ పురస్కారం మరియు 2025 లో ఎస్సీఆర్టీ బెస్ట్ ప్రాక్టీసెస్ లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.వీటితో పాటుగా గ్రీన్ ఇండియా, ఆటా,ఐటాప్,రోటరీ క్లబ్,లైన్స్ క్లబ్,శారద సొసైటీ,తెలుగు కళా రత్నాలు,వల్లూరి ఫౌండేషన్ వంటి పలు స్వచంద సంస్థల ద్వారా అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర స్థాయిలలో బంగారు నంది, కామదేనువు,గురు బ్రహ్మ ,ఉపాధ్యాయ రత్న,




ప్రతిభారత్న,జై భారత్ వంటి పురస్కారాలు దాదాపు 32 వరకు అందుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ ను మండల విద్యాధికారి శంకర్, మండల నోడల్ అధికారి సుధాకర్,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ, ఏదో ఉపాధ్యాయ సంఘ నాయకులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**వేములవాడ రూరల్, జూన్,25, తెలంగాణ పత్రిక.**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ-మైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాన్ని గురికాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు.ముందుగా ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు అర్థిక సహాయం అందించారు. వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు స్థానికులు ఉన్నారు.

# అమీన్ సాబ్ మరణం బిల్డింగ్ కార్మికులకు తీరం లోటు

**సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**డోర్నకల్ జూన్ 25(తెలంగాణ పత్రిక)**

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ బురహాన్ పురం గ్రామ నాయకులు అమీన్ సాబ్ మరణం మా బిల్డింగ్ వర్కర్లకు తీరం లోటని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండఉప్పలయ్య అన్నారు ఈరోజు మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో అమీన్ సాబ్ కు మండల బృందం నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమీన్ సాబ్ కార్మికుల పట్ల ఎంతో ఆప్యాయతగా ఉండి కార్మికుల కష్టసుఖాలు పాల్పంచుకునేవాడు ఈ గ్రామంలో చాలామంది సుతారి మేస్త్రీలని తయారు చేసిన ఘనత అమరజీవి అమీన్ సాబ్ కు దక్కిందని వార



న్నారు మండలంలో జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలకు తను ముందు నడుస్తూ కార్మికులందరినీ కూడా ఏకం చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తూ కార్మికుల్ని ఐక్య చేయటంలో అమిన్ షాపు పెద్ద న్న పాత్ర పోషించాడని వారన్నారు ఈ మధ్యలోనే తనకు ఆరోగ్యం బాగాలేక గత కొన్ని రోజుల నుంచి ఇబ్బంది పడుతూ చనిపోవడం జరిగిందని వారన్నారు వారికి ఆత్మ శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి వారికి ప్రగాఢ సానుభూతి ఘన నివాళులు మరిపెడ మండల కమిటీ నుంచి అందిస్తున్నామని వారు ఆవేదనపడ్డారు అదే విధంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల నాయకులు సుర బోయిన బిక్షం, జనక సైదులు ,గ్రామ అధ్యక్షులు పోసాని శ్రీనివాసు, గుగ్గిళ్ళ పరిశ్రమ, గుగ్గిళ్ళ గణేష్, సోమరపు రాంబాబు, సోమరపు సైదులు, ఏ సోమయ్య, బి నాగరాజు ,జి వెంకన్న, ఉప్పలయ్య, లచ్చ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడకం యువత వ్యతిరేకించాలి

**చెడు అలవాట్లు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**డ్రగ్స్ కు సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే 14446 కు అందించాలి**

**యాంటి డ్రగ్ క్యాంపెయిన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక )**

డ్రగ్స్ మత్తు పదార్థాల వాడకాన్ని యువత తీవ్రస్థాయిలో వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఏర్పాటు క్యాంపెయిన్ లో చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఐ యామ్ ఆంటి డ్రగ్ సోల్డియర్ ఫోటో పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు సరదా కోసం ప్రారంభమయ్యే డ్రగ్స్ లాంటి అలవాట్లు మన జీవితాలను నాశనం చేస్తాయన్నారు.డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డ్రగ్స్ కు బానిసైన వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. డ్రగ్స్ కు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు వెంటనే అందించాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు సరైన మార్గంలో నడిచేలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలు చెడు అలవాట్లు చేసుకోకుండా చూడాలని, ఎప్పుడైనా విచిత్రంగా ప్రవర్తిస్తే వెంటనే దానికి గల కారణాలు తెలుసుకోవాలని, ఏదైనా అలవాట్లు ఉంటే మాన్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్యశాఖలో ఉన్న నిపుణుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**భీంగల్ మున్సిపల్ పరిధిలో కార్యక్రమాల అమలుపై సమీక్ష**

**లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, బ్లాక్ ప్లాంటేషన్ పరిశీలన**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 25:**

వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన భీంగల్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు





మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరపున అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఉచితంగా ఇసుక సరఫరా వంటి తోడ్పాటును అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, బేస్మెంట్ లెవెల్ వరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి సమీక్ష జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను



నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, భీంగల్ పట్టణంలోని బోయిగల్లి, బాపూజీనగర్ లలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.


# సమయానుకూలంగా బస్సు నడపాలి.




**గుండాల, తెలంగాణ పత్రిక:**

గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మరిపడిగ,గంగాపురం నుండి విద్యార్థుల ఎక్కువ సంఖ్య ఎక్కువగా ఉండటం తో పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సు ఉదయం 9 గంటల కు సాయంత్రం 4:30 నిమిషాలకు తిరిగి వెళ్లే విధంగా సమయానుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం డిపో మేనేజర్ ను పాఠశాల నుండి వినతి పత్రం అందజేశారు.

# కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లోకి చేరిక



**తెలంగాణ పత్రిక జూన్ 25**

రాయికోడ్ మండలంలోని సంగీతం గ్రామానికి చెందిన ప్రశాంత్ పాటిల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మంత్రివర్యులు తన్నీరు హరీష్ గారి సమక్షంలో పార్టీలో చేరారు...అనంతరం హరీశ్ రావు గారు రాయికోడ్ మండల ముఖ్య నాయకులతో సమావేశం అయ్యి రాబోయే స్థానిక ఎన్నికల కోసం దిశా నిర్దేశం చేశారు... ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విట్టల్, ప్రధాన కార్యదర్శి శంకర్, బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నాజిం పటేల్, వీరబద్రేష్వర ఆలయ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, వరం మాజీ చైర్మన్ తుకారాం, రాజ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లేశం కురుమ, కో ఆప్షన్ మెంబర్ ఆబేద్, నాయకులు , మహబూబ్ పటేల్, బస్వరాజు ,పవన్ కుమార్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు నరేష్ కుమార్, యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు హనుమంతు, నాగరాజు, అనిల్, కృష్ణ, శంకర్, మండల నాయకులు మహబూబ్ పటేల్, రాములు మౌలానా, గ్రామ పార్టీ అధ్యక్షులు బసవరాజ్, మాణిక్యం, లక్ష్మణ్, శంకర్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం.**

**గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి.**

**తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ.**



**వేములవాడ, జూన్,25, తెలంగాణ పత్రిక.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు.గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూధపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్ ,ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశు సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వానమ్మ ఒక్కసారి రావమ్మా.



**గుండాల, తెలంగాణ పత్రిక:**

మండలంలో తుర్కలశాపురం గ్రామంలో వరుణ దేవుడా కరుణించి కాపాడగా రావా అంటూ మహిళలు పంట పొలాల వద్ద చుట్టూ కాముడు వేస్తూ వరణ దేవున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ, కప్పతల్లి పాటలు పాడుతూ వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని ఆ భగవంతుని ప్రార్థించారు.

# కోటగిరిలో రక్తదాన శిబిరం ఏర్పాటు

## 25 యూనిట్ల రక్తదానం అందజేత.



**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.**

కోటగిరి మండల కేంద్రంలోని సంజీవని హాస్పిటల్ లో బోధన్ లైన్స్ క్లబ్ భవాని సభ్యులు అభయ హస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్ల మధుకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 25 మంది రక్తదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు బుస్స ఆంజనేయులు, బోధన్ డివిజన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు లయన్ బసవేశ్వర రావు, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు గోగినేని హనుమంతరావు, ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ సర్పంచ్ స్వరూప , మండల రెడ్క్రాస్ అధ్యక్షులు హంగార్గ వెంకటేశం, రెడ్ క్రాస్ సభ్యులు బర్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం.



**ఏటూరునాగారం(ములుగు) జూన్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల మేరకు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము ఏటూర్ నాగారం పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఐసి పి ఎస్ ( వాత్సల్య ) వారి సహకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎటూర్ నాగారం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు పేర్కొన్నారు. అనంతరం సిపిడిఓ ప్రేమలత గారు మాట్లాడుతూ డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్నెస్ పై యాంటీ డ్రగ్సెల్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారు అందించిన బంగారు, వెండి, బ్రాంజ్ మెడల్స్ ను మరియు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. మెడల్స్ సాధించిన విద్యార్థులను అతిథులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజ్ కుమార్, హరి, ఎన్ఎస్ఎస్,ఏ డి సి కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, కోఆర్డినేటర్ జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భావన, భాస్కర్, జీవ వేణి, అభిలాష్, మున్ని తదితర అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు ఐసిపిఎస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు.

**ప్రాథమిక పాఠశాల పేయింటింగ్, డ్యూల్ డెస్క్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలి**

**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-25 ( తెలంగాణ పత్రిక )**

పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 27 లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 తరగతి గదుల మరమ్మత్తు, రిన్నోవేషన్ పనులు పూర్తి చేశామని అన్నారు. జడ్పి పాఠశాలలో ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న ఒక తరగతి గది, ప్రాథమిక పాఠశాల వద్ద తాత్కాలిక



స్ట్రక్చర్ తొలగించి గ్రౌండ్ విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ నుంచి జెడ్పీ పాఠశాలకు ఇంటర్ లాకింగ్ టైల్స్ తో పాత్ వే తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పాఠశాలకు అవసరమైన పెయింటింగ్, విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు



వెంటనే మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, డిప్యూటీ ఈఈ పంచాయతీరాజ్ దేవేందర్, ఏఈ సచిన్, హెడ్ మాస్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి నా భూమిని రక్షించండి...

**బాధితుడు గౌరీ సతీష్.**

**అసైన్డ్ భూములను ఆక్రమించి, డి బి ఎం 60 కాల్వ గట్టు ధ్వంసం చేసిన తీరు.**

**తొర్రూర్ జూన్ 25 (తెలంగాణ పత్రిక)**

తొర్రూర్ మండలం అరిపిరాల మెయిన్ రహదారి, కోటిలింగాల దేవాలయం, పక్కన డిబిఎమ్ 60, సాగునీటి పెద్ద కాలువను, హిటాచి తో, కూల్చి అక్రమంగా రెండెకరాల 34 గుంటలు భూమిని, అరిపిరాల గ్రామానికి చెందిన, వల్లపు మల్లయ్య, ఊడుగుల శీను గుండాల యాకయ్య అను వ్యక్తులు, తన భూమిని కబ్జా చేశారని, చర్లపాలెం గ్రామ నివాసి, గౌరీ సతీష్, ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, అరిపిరాల సరిహద్దు డిబిఎం60 పెద్ద కాలువ కుడి భాగం కింది భాగంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిగా, సుమారు 18 ఎకరాలు, కలిగి ఉన్నదని, ఆ భూమిలో మా తాతల తండ్రుల నాటి నుండి, లావణి పట్టా కింద, సర్వే నెంబర్ 835, కింద తన తాత పేరు మీద మూడు ఎకరాలు ఉండగా కెనాల్ కాల్వ పోవడం మూలంగా 2.34 గుంటల భూమి తన తాత పేరు పై ఉందని, వారు తెలిపారు. తాత నుండి మా తండ్రికి అనంతరం నా పేరు పై వారసత్వంగా రావలసిన భూమిని, ఇటీవల కాలంలో అరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు మల్లయ్య ఉడుగుల శ్రీను, గుండాల యాకయ్య, అనే వ్యక్తులు, దౌర్జన్యంగా కబ్జా చేసి, రాతి స్తంభాలతో, ఫెన్సింగ్ నాటి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సతీష్ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమి



కబ్జా కు గురి కావడంతో తొర్రూర్ రెవిన్యూ కార్యాలయంలో, గత వారం ఫిర్యాదు చేశానని, అయినా కూడా, హిటాచి, వాహనంతో, భూమిని పూర్తిగా చదును చేసి, డిబిఎం 60 కాల్వను, ధ్వంసం చేసి దారి నిర్మాణం చేసుకొని, వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరించారని, ఆయన కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం రెవిన్యూ అధికారులను, కలువగా, విచారణ నిమిత్తం ఆర్ ఐ నీ ఫీల్డ్ ఎంక్వయిరీ కి పంపడం జరిగిందని, ఆయన పేర్కొన్నారు. కొండ బత్తుల రామకృష్ణ, అనే వ్యక్తి, అదే భూమి కింది భాగంలో, తన పట్టా భూమి ఉందని, ఆ భూమిలోకి వ్యవసాయం చేసుకోవడానికి వెళ్లే దారిని కూడా, కబ్జా చేసి, తనను కూడా వేధిస్తున్నారని, ఈ కబ్జాదారుల నుండి, మాకు ప్రాణ భయం ఉందని, ఆయన తెలిపారు.అనంతరం ఈ అంశం పై తహశీల్దార్ పూర్తి విచారణ చేపట్టి, ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి, భూమికి సంబంధించిన ఆధారాలను సేకరించి, ఆధారాల ప్రకారం తనకు న్యాయం చేకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సతీష్ తెలిపారు.





# కోటగిరి బస్టాండు నిర్మాణం పై నిర్లక్ష్యం ఎందుకు?

**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.**

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ నలంద హైస్కూల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జి దుబాస్ రాములు కోటగిరి సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ...... కోటగిరి గ్రామంలో ప్రస్తుతం బస్టాండు లేక, ప్రజలు విద్యార్థులు మహిళలు చిన్నపిల్లలు ఎంతో ఇబ్బంది గురవుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు ఎందుకు దృష్టి పెట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రస్తుతం కోటగిరి బస్టాండు ప్రజలకు నిలువ నీడ లేక బస్సులు వచ్చేవరకు రోడ్డుపై నిలబడి ఇబ్బందులకు గురవుతు



న్నారన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఉండడంతో కోటగిరిలో పాలిటెక్నికల్ కాలేజీ జూనియర్ కాలేజీ ప్రవేట్ స్కూల్స్ విద్యార్థులు నిత్యం ప్రజలు వేళల్లో పయనిస్తున్నారు.కనీసం మహిళలకు మూత్రశాలలు లేకపోవడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవ చేశారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు డబ్బులు వచ్చిన పనులు చేస్తున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎందుకు చేయలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోటగిరి దత్తత తీసుకున్న గ్రామంలో బస్టాండు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజాప్రతినిధులకు డిమాండ్ చేశారు.బస్టాండ్ నిర్మించి ప్రజలను కష్టాలను తొలగించాలన్నారు. లేనివేడల దశలవారీగా బస్టాండ్ నిర్మించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ శంకర్ ప్రసాద్ గూడుమియా గజేందర్ శివ మారుతి ఇమ్రాన్ నారాయణ గుడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మ వారి దేవత కర పత్రం ఆవిష్కరణ



**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రము కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికూడా జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ అన్న అదేషానుసారం శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మ వారి కుమ్మర్ల తొలి బోనం ఈనెల 26 నో గురు వారం లోయర్ ట్యాంక్ బండ్ హైదరాబాద్ లో జరుగుతుంది. కొమురం భీమ్ జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మ వారి కరపత్రం రెబ్బేన మండలం గోలేటి ఎక్స్ రోడ్ లో ఆవిష్కరణ జరిగింది. జిల్లా అధ్యక్షులు కుమ్మరి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము 33 జిల్లా ల నుండి కుమ్మర్లు ఈ బోనాల జాతర లో పాల్గొంటారు.సుమారుగా 1000 బోనాల కుండలో బోనాలు చేసి అమ్మవారి సమర్పిస్తారు. గవర్నమెంట్ ఆధ్వర్యంలో ఈ ఈ బోనాల జాతర జరుపబడుతుంది. ఈ పోగ్రాం లో తెలంగాణ రాష్ట్ర ము నుండి గవర్నమెంట్ ఆధ్వర్యంలో మంత్రులు పాల్గొంటారు. కొమురం భీమ్ జిల్లా నుండి అధిక సంఖ్యలో కుమ్మర్లు అమ్మ వారి బోనాల జాతరలో పాల్గొని అమ్మ వారికీ మొక్కలు తీర్చుకొని ఈ కార్యక్రమం దిగ్విజయంగా చేయాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు. కుమ్మరి. మల్లేష్, ప్రధాన కార్యదర్శి. కటికనపల్లి. మొండి, కార్యదర్శి.ఎర్ర. మహేష్, సహాయ కార్యదర్శి. ఎర్ర. సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు. విలాసాగర్. నగేష్, ఎర్ర. తిరుపతి యూత్ అధ్యక్షులు. ఉప్పులేటి. మల్లేష్, ఎర్ర. తిరుపతి రెబ్బేనా మండలం అధ్యక్షులు. ఎర్ర. రమేష్ పాల్గొన్నా

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ...**

**మండల కేంద్రములో ఘనంగా రైతు భరోసా విజయోత్సవ సంబరాలు...**

**హర్షం వ్యక్తం చేసిన మండల రైతన్నలు, నాయకులు..**



**వాంకిడి జూన్ 25(తెలంగాణ పత్రిక):-**

రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోపి రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయడం తో మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ... అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్,యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి హన్మంతు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఝాడేసోమ, సెల్వట్కర్ పెంటు , ఉప్రే ధర్మ , కార్యకర్తలు, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# వేములవాడ అగ్రహారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**వేములవాడ, జూన్,25, తెలంగాణ పత్రిక.**



వేములవాడ అర్బన్ మండలం లోని అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. శేఖర్ స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈరోజు ఉదయం రోడ్డు క్రాస్ చేస్తున్న టాటా ఏసీ వాహనాన్ని అతివేగంగా వచ్చి శేఖర్ ఢీకొట్టాడు. అతివేగంగా ఢీకొట్టడంతో శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన మేఘన, శివ సంతోషిని

**హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ హర్షం.**

**హుజూరాబాద్, జూన్ 25 (తెలంగాణ పత్రిక)**




జూలై 3 నుండి 14వ తేదీ వరకు ఝూరండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్న 15వ హాకీ ఇండియా సబ్ జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ 2025 టోర్నమెంట్ కోసం హుజూరాబాద్‌కు చెందిన తాళ్లపల్లి మేఘన, జంపాల శివ సంతోషిని జాతీయ సబ్ జూనియర్ ఉమెన్స్ హాకీ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బోడిగే తిరుపతి, జిల్లా హాకీ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ సెక్రటరీ తారీక్ హైమద్ వీరిద్దరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం హుజూరాబాద్ క్రీడా రంగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. మేఘన, శివ సంతోషినిల ప్రతిభను హాకీ అసోసియేషన్ సభ్యులు ప్రశంసించడమే కాక, భవిష్యత్‌లో వారు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# భూమి సాగును అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కు దళిత రైతు గంగయ్య వినతి..**

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 25**



గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ భూ పంపిణీ కార్యక్రమం ద్వారా ఇచ్చిన భూమిని సాగు చేసుకోకుండా అడ్డు పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాకుండా భూ భారతిలో నాకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లె కు చెందిన కళ్లెపెల్లి గంగయ్య అనే దళిత రైతు బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లెలో 439/12 సర్వే నంబర్ లో భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ భూ పంపిణీ కార్యక్రమంలో ఇవ్వగా అప్పటి నుండి భూమిని తహసీల్దార్ సూచించిన మ్యాప్ ప్రకారం కొన్నేళ్లుగా ఖాస్తూ చేస్తూ మా కుటుంబం జీవనం సాగిస్తున్నాము. ఇట్టి భూమిలో బావి తవ్వుకుని కరెంట్ మోటార్ పెట్టుకుని సాగు చేస్తూ కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని, అయితే ఇట్టి భూమికి రెవెన్యూ అధికారులు లోకేషన్, మ్యాప్ కూడ ఇచ్చారని వివరించారు. మా గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడు నాపై కక్ష గట్టి మా సోదరులకు ఇందులో పాలు ఉన్నదని రెచ్చగొడుతూ అభూమిని సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిపై ఆధార పడి మా కుటుంబం జీవనం సాగిస్తున్నామని తెలిపారు. సాగును అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని గంగయ్య కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారులు అట్టి భూమికి నాకు పూర్తి అధికారాలు కట్టబెట్టేలా పట్టాధారు పాస్ బుక్ అందించేలా చర్యలు తీసుకోవాలని గంగయ్య కలెక్టర్ ను కోరారు.

# ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**కోటగిరిలో ఘనంగా రైతు సంబరాలు.**



**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.**

కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఖాతాలో 9000 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. భరోసా సహాయం అందజేసిన సందర్భంగా రైతులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్టం ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని గుర్తు చేశారు నేడు రైతులకు రెండు పంటలకు ఎకరంకు 12 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. నేడు రైతు భరోసా డబ్బులు జమ కావడంతో రైతు కుటుంబాలు ఆనందం వెల్లువిరిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి డిసిసి ఢిల్లీ కొట్ట మనోహర్ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ బర్ల మధుకర్ కొల్లూరు కిషోర్ బాబు దయానంద్ కన్నం సాయిలు ఆనంద్ ఆఫ్జల్ ఖాన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 25(తెలంగాణ పత్రిక)**







పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులని అడిగి తెలుసుకొని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనం అందిస్తేనే జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థులు మంచిగా చదువుతారని అన్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ. .ఇప్పటినుండే పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే ఒక ప్రణాళిక వేసుకొని చదివినవి మర్చిపోకుండా రివిజన్ చేసుకుంటూ మంచిగా చదవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. పదవ తరగతి అనేది జీవితంలో ముందుకు పోవడానికి తొలి మెట్టు కాబట్టి మంచిగా చదవుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదివితే తప్పనిసరిగా మంచి మార్కులతో ఉతీర్ణులవుతారని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆండాలు, సిబ్బంది ఉన్నారు.

# సిసిటివి కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ టౌన్, జూన్ 25(తెలంగాణ పత్రిక)**





కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఈరోజు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వాటి కనెక్టివిటీ మరియు వాటి పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ కరీంనగర్ పట్టణ ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు జూన్ 27, 2025 నుండి పూర్తిగా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ చర్యల యొక్క ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో గుర్తించబడిన ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్-సైడ్ డ్రైవింగ్, వ్యతిరేక దిశలో డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం, అతివేగం ర్యాష్ డ్రైవింగ్, చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం. పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లా ఖాన్, రమేష్, వెంకటేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించిన భక్తులు.

**సంగారెడ్డి జూన్ 25 (తెలంగాణ పత్రిక)**

**న్యూస్ పర్నిది టీ మాణిక్యం.**



ఆషాడ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని భక్తుల కొంగు బంగారమైన కొలువైన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించడం అయినది. శ్రీ వైకుంటపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఆనవాయితీగా ఆడపడుచు లాంఛనాలు సమర్పించారు. శ్రీ వైకుంటపురం ప్రధాన అర్చకులు శ్రీమాన్ కందడై వరదాచార్యులు నేతృత్వంలో బుధవారం పోచమ్మ తల్లికి అభిషేకాలను నిర్వహించారు. పట్టు వస్త్రాలు, మరియు సుగంధ సోయగా పుష్పాలు, సౌభాగ్య ద్రవ్యాలతో అలంకరించారు. అలంకరించిన తర్వాత తొలి బోనంగా శ్రీ నల్లపోచమ్మ తల్లికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. సంగారెడ్డిలో కొంగుబంగారమై వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం ఇక్కడ అందరికీ పట్టణవాసులకు అభినందనీయమని తెలపడం జరిగినది. పోచమ్మ తల్లికి కొంగుబంగారమైనటువంటి భక్తులు కాషాడమాసంలో రోజు కొలువై ఉంటారని ఇలాంటిప్పుడు ఆషాడ మాసాన్ని ప్రజలందరూ పట్టు వస్త్రాలు ధరించి పుష్పాలంకరణలతో సమర్పించుకుని పోచమ్మ తల్లికి బోనాలు బహూకరిస్తారని తెలిపారు.

# రాజన్న ఆలయంలోని పలు విభాగాల్లో ఈ ఓ రాధ బాయి ఆకస్మిక తనిఖీలు

**వేములవాడ, జూన్,25, తెలంగాణ పత్రిక.**





వేములవాడ రాజన్న ఆలయ ఈ ఓ రాధ బాయి ఆలయం లోని శానిటేషన్, సెంట్రల్ గోదాం, భక్తులకు ఉచితముగా వితరణ చేసే పులిహోర ప్రసాదం తయారీ ని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వెంట పర్యవేక్షకులు జి శ్రీనివాస్ ,ఎస్పీఎఫ్ ఏఎస్ఐ మహేందర్, సిబ్బంది రవి, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

**మంగపేట,జూన్ 25 (తెలంగాణ పత్రిక)**



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తాసిల్దార్ కార్యాలయం ముందట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసి సూపరిండెంట్ పార్థసారథికి వినతి పత్రం అందిచడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం స్వామి మాట్లాడుతూ.. నిత్యం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి శ్రీను మేడ ఆదినారాయణ వడ్లకొండ వీరయ్య కురిమిళ్ల శ్యాం వడ్లకొండ శ్రీను ఇప్పలపెల్లి రమేష్ పవన్ నరేష్ మధుకర్ మహేష్ నూతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 25)**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రం లో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు 9 రోజుల్లో 9000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారని ఒక్క బోయినిపల్లి మండలం లో రైతు భరోసా క్రింద 10528 మంది రైతులకు 12.41 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని పెట్టుబడికి ముందే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. సకాలంలో రైతు భరోసా డబ్బులు జమ చేసినందుకు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం, మహాలక్ష్మి పథకం, 500 లకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇల్లు, లాంటి పథకాలను ప్రవేశ పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, లకు మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి కోసం ఇసుక లారీలను దిగ్బంధనం చేసిన హిమ్మత్ నగర్ గ్రామస్తులు..



వీణవంక ప్రతినిధి, జూన్ 25( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో బుధవారం గ్రామస్తులు ఏకమై, ఉపాధి కోసం ఇసుక లారీలను ఆపి, అష్టదిగ్బంధనం చేశారు. హిమ్మత్ నగర్ గ్రామంలో గ్రామస్తులు ఉపాధి కోసమై, ఇసుక లారీలను ఆపి, నిరసన తెలియజేస్తూ, ధర్నా రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు జోక్యం తో ఎస్సై ఆవుల తిరుపతి గ్రామస్తులతో విచారించి, బుధవారం క్వారీ యజమానులతో, గ్రామస్తులు మాట్లాడుకోవాలని తెలుపగా, ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల నుండి మా గ్రామం నుండి ఇసుకను తరలించడం జరుగుతుందని, వాహనాల రాకపోకలతో గ్రామంలోని ఇండ్లు దుమ్ము ధూళితో, గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని, హిమ్మత్ నగర్ గ్రామం కొండపాక శివారులో ఉందని, కావున కొండపాక రెండు ఇసుక క్వారీలో ఇసుక లారీలపై పరదాలు కప్పేందుకు, హిమ్మత్ నగర్ గ్రామస్తులకు కూడా ఉపాధి అవకాశం కల్పించాలని, మా గ్రామంలో నిరుపేదలు చాలామంది ఉన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, మహిళలు, రైతులు, వృద్ధుల సైతం జాతర వలె ధర్నా కార్యక్రమం పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య.

- ఘటనకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి
- ఈ ఘటనకు మంత్రి సీతక్క బాధ్యత వహించాలి
- భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా సీఎం చొరవ చూపాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 ( తెలంగాణ పత్రిక )

తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నెపంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మండల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణ దాసు అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారిదిగా నిలుస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జరిగే లోపాలను ఎత్తిచూపడం జర్నలిస్టుల విధి అని అన్నారు. జర్నలిస్టులు కావాలని తప్పుడు వార్తలు రాస్తే లీగల్ గా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా భౌతిక దాడులకు దిగడాన్ని సహించేది లేదని పేర్కొన్నారు. మంగళవారం తాడ్వాయి వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిని అటకాయించి కారులో ఎక్కించి హత్యాయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భయభ్రాంతులకు గురి చేస్తే భయపడేది లేదని, రాజకీయాల్లోకి నేతలు వస్తుంటారు, పోతుంటారని అలాంటివారిని తాము ఎంతో మందిని చూశామని, జర్నలిస్టులు శాశ్వతంగా కొనసాగుతారనే విషయాన్ని ఏ నాయకుడైన మరువకూడదని అన్నారు. జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# దళిత గిరిజన విద్య పైన చిత్త శుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

**కేవీపీఎస్ జిల్లా కార్యదర్శికల్లెపల్లి అశోక్**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు 3 సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ




ఎలాంటి శ్రద్ధ చూపడం లేదన్నారు విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభు



త్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థుల సమస్యల పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోవిద్యార్థుల తల్లిదండ్రులు సురేష్ లావణ్య,రమేష్,శ్రీనివాస్ రవి సంతోష్ గీత వినోద్ తదితరులు పాల్గొన్నారు

# జిపిఆర్ చారిటేబుల్ ట్రస్ట్ సొసైటీ తరపున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి**




జహీరాబాద్ ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని స్థానిక పస్తపూర్ వార్డులో గల ఎంపియూపిఎస్ పాఠశాలలో జిపిఆర్ చారిటేబుల్ ట్రస్ట్ సొసైటీ తరపున ఉర్దూ మీడియం విద్యార్థులకు నేడు ఉదయం జిపిఆర్ చారిటేబుల్ ట్రస్ట్ సొసైటీ తరపున వ్యవస్థాపక చైర్మన్ పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి మండల విద్యాధికారి మణయ్య తో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిషత్తులో మరిన్ని సేవలు చేస్తామని తెలిపారు వారితో పాటు దాస్ మొహమ్మద్ అక్బర్ ఉపాధ్యాయులు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు

# బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అన్న వార్తలు అవాస్తవం.

**జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 ( తెలంగాణ పత్రిక )

బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అనే ప్రచారంలో ఉన్న వార్తలు అవాస్తవమని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అనాధ బాలికల ఆశ్రమం కల్పించడానికి 2021 సంవత్సరంలో ప్రభుత్వం బాలసదనం మంజూరు చేసిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల సదనం ప్రారంభించి, జిల్లాలోని అనాధ బాలలు, పాక్షిక అనాధ బాలల వివరాలను సేకరించి వారిలో అవసరం ఉన్న 48 మంది బాలలను బాల సదనంలో చేర్పించామన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సూపరింటెండెంట్ తో సహా అన్ని ఉద్యోగాలు అవుట్సోర్సింగ్ లో మాత్రమే మంజూరు అయ్యాయని, 48 మంది పిల్లల ఆలనా పాలన చూసుకోవడానికి 24 గంటల ఉద్యోగుల పర్యవేక్షణ అవసరం ఉందని, ఇందు కోసం ప్రస్తుతం జిల్లా బాలల సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను రీ- ఎంగేజ్ చేసుకున్నామని, ఎలాంటి కొత్త నియామకాలు జరగలేదని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ తలపిస్తుంది ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారు

**సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్**



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.

భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ తలపిస్తుందని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు భారతీయులు ప్రశ్నిస్తూనే ఉంటారని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో కామ్రేడ్ నాగనాథ్ అధ్యక్షతన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు దేశంలో ప్రజాస్వామ్యం - సవాళ్ల పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ, 1975లో ఆనాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి అభాసుపాలైతే, ఈనాడు నరేంద్ర మోడీ ఎమర్జెన్సీని మించి అప్రకటిత ఎమర్జెన్సీ నడిపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసే చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సదస్సులో పార్టీ నాయకులు సాయిబాబాగౌడ్, ప్రజా సంఘాల నాయకులు అర్జున్, వసురాం, సునీత, పోశెట్టి, లింగవ్వ, నాగరాజు, హన్మాండ్లు, సాయిలు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఓబి లో బి రిజిస్టర్ ప్రకారం స్థానికులకే అవకాశం ఇవ్వాలి: ప్రైవేట్ సంస్థలు సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోలేను ఐ ఎఫ్ టి యు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 25జూన్ ( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెంలో కొత్తగా రాబోతున్న ఓబీ సౌదా కంపెనీ స్థానికులకు అవకాశం ఇవ్వాలని అలా కాదని సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానికేతరులకు ఎక్కువ అవకాశం కల్పిస్తే ఆ కంపెనీలపై పోరాటం తప్పదని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండి రాసుద్దీన్,ఏ వెంకన్న లు పిలుపునిచ్చారు. కొత్తగూడెం రైటర్ బస్తి ఐఎఫ్టియు కార్యాలయం నందు రీజియన్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ మోత్కూరి మల్లికార్జున రావు అధ్యక్షులు జరిగిన ఈ జనరల్ బాడీలో వారు ముఖ్య వక్తులుగా పాల్గొని ప్రసంగిస్తూ సింగరేణిలో లేని కొత్త ఆనవాయితీని ఈ సౌదా కంపెనీ తీసుకొస్తూ ఉందని ఇది రేపు మిగతా ప్రైవేటు ఓబి కంపెనీలకు కూడా అలవాటు




అయ్యే ప్రమాదం ఉందని దీన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఓపీలు 600 మంది కార్మికులు గతంలో భూములు కోల్పోయి నిర్వాసితులుగా మారి అక్కడ ఓబీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి కార్మికులు ఈనాడు ప్రైవేట్ ఏజెన్సీ రూపంలో అప్లై చేసుకోండి అంటే అక్కడ ఉన్న వారందరికీ చదువు రాదని ఎక్కడైతే ఓపెన్ కాస్ట్ తీస్తున్నాము అక్కడే ఉండి ఆధారాలు సేకరించాలని వారన్నారు. సౌదా కంపెనీ స్థానికులకు అందరికి అవకాశాలుయాలని బి రిజిస్టర్ ప్రకారం అవకాశాలు కల్పించాలని వారు అన్నారు. 2019 తర్వాత ఖాళీగా ఉండటం వల్ల వీళ్లకు వీటిసి మెడికల్ లేదని అప్లికేషన్లు తీసుకొని వీటిని మెడికల్ ఆ కంపెనీ ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్, మోత్కూరి మల్లికార్జునరావు,వాసు,అశోక్, శ్రీనివాస్, చందర్,సురేష్,రమేష్ వెంకన్న,రాజు,విజయ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మురికి నీరు పట్టించుకోని పంచాయతీ అధికారులు






గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కేంద్రం బరిగలగూడెం కాలనీ లోని చింత పోచమ్మ ఆలయం వద్ద గంభీరావుపేట, గొల్లపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై పెద్ద ఎత్తున మురికి నీరు వచ్చి చేరుతుంది ఇట్టి మురికి నీరు దాదాపు మూడు వార్డుల నుండి వస్తుంది గతంలో కూడా ఈ సమస్యపై పలు పత్రికలలో వచ్చిన సమయంలో గ్రామపంచాయతీ అధికారులు రోడ్డుపైన పైప్ లైన్ వేసి రోడ్డు కి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పా రు, కానీ అది మాటలకు మాత్రమే పరిమితమై పనులు మాత్రం జరగ కపోవడంతో ఇప్పుడు అక్కడ పెద్ద సమస్యగా మారిపోయింది కొద్దిపాటి వర్షాలు కురిస్తే చాలు మురికి నీరు చెరువును తలపిస్తుంది, అటుగా వెళ్లే వాహనదారులు రైతులు కాలనీవాసులకు మురికి నీరు నుండి నడిచి పోయే దుస్థితి ఆ మురికి నీరు చేరే చుట్టుపక్కల ప్రాంతాల వారు దుర్వాసనతో దోమలతో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు స్థానికులు మాట్లాడుతూ ఇట్టి విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఇట్టి సమస్యను పరిష్కరించాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు

# వర్షాకాలం సమీపించిన అద్వాన స్థితిలోనే వున్నా వీణవంక నర్సరీ...

**సుందరీకరణకు నోచుకుని వీణవంక రోడ్లు..**



వీణవంక ప్రతినిధి,జూన్ 25( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలో నర్సరీలో మొక్కలు ఏపుగా పెంగాల్సిన దశలో అద్వాన స్థితిలో మొక్కలు దర్శనమిస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే, ప్రజలందరూ సంతోష సంబరాలతో తమ గృహాల ముందు పూల మొక్కలను, పండ్ల మొక్కలను, ఔషధ మొక్కలను, ఆకర్షణ కలిగించే మొక్కలను నాటడం ప్రతి సీజన్లో జరుగుతుంది. కానీ, వీణవంక మండల కేంద్రంలో ఈ సీజన్లో మొక్కలు నాటేందుకు ప్రజలు మక్కువ చూపించినప్పటికీ, ఊహించినంత పెరుగుదల లేకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. నర్సరీలో మట్టి ప్రమాణాలు పాటించకపోవడం, మొక్కల పెరుగుదల సమయంలో నీటిని సరిగా పట్టకపోవడం, కోతుల బెడద కారణంగా కొన్ని మొక్కలు ధ్వంసం కాగా, మిగిలిన మొక్కలు సరైన పెరుగుదల లేక గిడస బారి, ఎరుపుగా మారాయి. కానీ, గ్రామ ప్రజలు పూల మొక్కలను నాటేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ప్రతి గ్రామంలో రోడ్డుకిరువైపులా మందార, గన్నేరు, తంగేడు చెట్లు నాటితే, వీణవంకలో మాత్రం బూర్గ, కానుగా చెట్లు ఎక్కువ దర్శనీయగా, నామమాత్రంగా వేప, రావి చెట్లు దర్శనమిస్తున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడం జరిగింది. కానీ ఇంతవరకు మళ్లీ చెట్లు నాటే కార్యక్రమాన్ని మొదలు పెట్టలేదు. గ్రామ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర ప్రకృతి వనాల ఏర్పాటు అని, ప్రభుత్వం బాహాటంగా ప్రకటనలు చేసిన, వీణవంక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి, నామరూపాలు లేకుండా చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, గ్రామ గ్రామాన ప్రకృతి వనాల సంరక్షణ, నర్సరీలపై ప్రత్యేక చర్యలు చేపట్టి, గ్రామ గ్రామాన వనహోత్సవ కార్యక్రమాలను ఘనంగా చేపట్టి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి



**- ప్రాజెక్ట్ అధికారి ఎం నరేందర్**

తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి):వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించే బాధ్యత ప్రతి ఉద్యోగి పై ఉందని ఖైరగూర ప్రాజెక్ట్ అధికారి ఎం. నరేందర్ అన్నారు. బుధవారం ఖైరగూర ఓసీపీ లో బొగ్గు నాణ్యతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ..బొగ్గు ఉత్పత్తి చేసే క్రమంలో నాణ్యతని విస్మరించరాదని ఉద్యోగులకు సూచించారు. కోల్ బెంచీలపై షేల్ వేరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగాలని చెప్పారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి , రవాణా చేసినప్పుడే మార్కెట్లో మన సంస్థకు గుర్తింపు, మన బొగ్గుకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ జె. శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. వీరన్న, సేఫ్టీ అధికారి గౌతమ్ రాజేష్ రెడ్డి, ఐ టి యు సి పిట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు, యువత ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి సమాజాన్ని అందిద్దాం

**- మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన**



తెలంగాణ పత్రిక ( కొమురం భీ ం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి వ్యాస రచన పోటీలు పోలీస్ అధికారులు నిర్వహించారు. . గంజాయి, మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనకై జిల్లా ప్రజలు, యువత కృషి చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని, మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్టైతే వెంటనే 1908 లేదా 8712670551 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు.



# ఘనంగా తహసీల్దార్ మంగ జన్మదిన వేడుకలు



మఠంపల్లి, జూన్ 25(తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండల తాహశీల్డ్ లావూరి మంగ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జన్మది శుభాకాంక్షలు రఘునాథ పాలెం శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మం గారి నాట్య కళామండలి, పౌరాణిక వృద్ధ కళాకారుల బ్రుందం ఈ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాలంపాటి నాగుల్ మీర,కాంగ్రెస్ పార్టీ నాయకులుమొహమ్మద్ జమీల్,వృద్ధ కళాకారులు శ్యామల చిన్నపరెడ్డి, ఉప్పు వేంకట స్వామి, జిక్కి రెడ్డి సైదిరెడ్డి, కొండేటి వలీ సాబ్,అల్లం రోశయ్య, ఉప్పు కొండలు, గుండ్లపల్లి హుస్సేన్ .లు పాల్గొన్నారు.

# కపిల్ విద్యా వారధి"కి ఎంపికైన గిరవేన స్పందన

**- విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల బోధనే కారణం..**

**- పై ఉన్నత చదువులకు పూర్తి బాధ్యత కపిల్ చిట్స్ వారిదే..**

హుజురాబాద్ జూన్ 25 (తెలంగాణ పత్రిక)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి లో 2024-25 సంవత్సరానికి 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది "కపిల్ విద్యా వారధి"కి ఎంపిక అయ్యింది. దీనికి ఎన్నిక కావడం వలన కపిల్ చిట్ ఫండ్ వారు గిరవేన స్పందన ఎంతవరకు చదివితే అంతవరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుంది . ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, మండల విద్యాధికారి మంతెన హేమలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ , తాళ్ళపెల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ.. కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



**- వెల్దుర్తి ఎస్సై రాజు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 25 (తెలంగాణ పత్రిక):యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జరిగే అనర్థాలను వారికి వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్, మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు, మదన్ మోహన్, శ్యామయ్య, మహేష్ గౌడ్, శ్రీనివాస్, సునీల్, రేణుక దేవి, మాలతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతిపక్షంలో ఉండేసరికి బి ఆర్ఎస్ కి మహిళల సమస్యలు, ప్రజలు ప్రజా సంక్షేమం భలే గుర్తుకొస్తాయి.

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు. తోట దేవి ప్రసన్న**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 25 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- మహిళలకు తెలంగాణ వచ్చాక ఎలాంటి ఆదరణ లభించలేదు. సంక్షేమ పథకాల నుంచి మొదలుకొని క్యాబినెట్ బెర్తుల దాకా అడుగడుగునా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయమే చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట దేవి ప్రసన్న,మాట్లాడుతూ.... కెసిఆర్ కు కేటీఆర్ కు హరీష్ రావుకు కవితకు 10 సంవత్సరాలు మహిళలు గుర్తురాలే. తెలంగాణ ప్రజలు గుర్తు రాలే తెలంగాణలో ప్రజల యొక్క కష్టాలు సమస్యలు గుర్తురాలే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత అన్ని గుర్తుకొస్తున్నాయి ఇప్పుడు ఒక్కొక్కరు గింజుకుంటున్నారు దేనికి అంట. 10 సంవత్సరాల లో మీ జాలి హృదయం ఎక్కడికి పోయింది, మీరు ఇచ్చిన మాటలు ఎక్కడికిపోయినాయ్. మహిళలకు తెలంగాణ వచ్చిన తర్వాత మీరే కదా రాజ్యమేలుండ్రు..... మహిళ ఆదరణ లభించకపాయే మహిళా పథకాలు సంక్షేమం విస్మరించిండ్రు కనీసము మీ క్యాబినెట్లో మహిళలకు స్థానము ప్రతిపక్షముగా మేము కాంగ్రెస్ వాళ్ళం పోరాడితేనే ఇచ్చారు మీరు మర్చిపోయారేమో కానీ. కాంగ్రెస్ పార్టీ అట్ల కాదు 2023 డిసెంబర్ 7న గద్దెక్కిన కాంగ్రెస్ స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుంది,ఆడబిడ్డల మొహాల్లో నవ్వులు చూస్తా వున్నారు కాంగ్రెస్ సర్కార్ మహిళలకు పెద్దపిట్ట వేసింది సీతక్క సురేఖ అక్క లాంటి వాళ్లకు క్యాబినెట్లో అవకాశం దక్కింది కార్పొరేషన్ లో మరింత మంది మహిళలను తీసుకోవడం జరిగింది బీసీ కమిషన్ గా మహిళా సభ్యులను చేర్చుకోవడం జరిగింది మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళలను ఓనర్లుగా చేసినటువంటి ఘనత కాంగ్రెస్కే దక్కింది మహిళలను వ్యాపారవేత్తలుగా,పరిశ్రమకవేత్తలుగా తీర్చిదిద్దుతూ వడ్డీ లేని రుణాలను అందిస్తున్నది 200 యూనిట్ కరెంటు తో పాటు సన్న బియ్యాన్ని, 500 సబ్సిడీ గ్యాస్ ను అందిస్తున్నది,ఇవేవీ పాపం,బి ఆర్ఎస్ కళ్ళకు కనిపియ్యట్లే వాళ్లకు పచ్చకామెర్లు వచ్చినాయి. కాబట్టి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నటువంటి చోట లీడర్లు బడా లీడర్లు.... చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తూ అప్పులలో కూరుకుపోయిన ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తూ..మహిళా క్యాంటీన్లతో పాటు చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా అందిస్తూ మహిళా అభ్యున్నతికి,పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇంద్రమ్మ రాజ్యంలో మహిళా సోదరీమణులు అందరూ కూడా సంతోషంగా ఉన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే మహారాణులుగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ , మహిళా కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బోడ దివ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, హైమా, రమాదేవి, శారద, పద్మ, విద్య, అరుణ, శ్రీలక్ష్మి,భవాని,విజయలక్ష్మి,పద్మ, శ్రీలత రెడ్డి, సుశీల, రాజేశ్వరి,రజనీ,వార్డు మెంబర్ మాజీ సర్పంచులు మహిళా కాంగ్రెస్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూన్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో కొమ్ముల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి. వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల విష్ణు, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, వాంకుడోత్ చందు, గుగులోతు జవహర్, నామిల్లి రమేష్, అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఇందిరా ప్రకటించిన ఎమర్జెన్సీ నేడు మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ

**- ఖూని అవుతున్న రాజ్యాంగ హక్కులు.**

మంచిర్యాల, తెలంగాణ పత్రిక ( మంచిర్యాల జిల్లా స్టాఫర్ ) జూన్ 25:మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెమినార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ ముఖ్య అదితిగా హాజరైన బండారు రవి కుమార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ, ఆనాటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి ఈ రోజుకు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో మరోసారి గుర్తు చేసుకోవలసిన అవసరం వున్నదని, ఎమర్జెన్సీ విధించినప్పుడు మొత్తం ప్రజాస్వామిక హక్కులన్నింటినీ కాలరాశారని . కార్మిక, ప్రతిపక్షసంఘాల నాయకులందరిని నిర్బందించారని. నిరసన కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణచివేసే చర్యలకు పాల్పడటంతో ఆ నేపథ్యంతో పెద్దఎత్తున ప్రజలు మొత్తం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి, ఎన్నికల్లో ఓడించారని తెలిపారు . ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న పాలక బిజెపి ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం సిగ్గు చేటు. బిజెపి,మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నది. రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తుంది. ప్రజాస్వామిక హక్కుల్ని నిరాకరిస్తున్నది. లౌకికతత్వానికి వ్యతిరేకంగా మతోన్మాద రాజకీయాల్ని నడుపుతున్నది. సామాజిక న్యాయానికి భిన్నంగా అసమానతలు పెంచిపోషిస్తున్నది. జర్నలిస్టులను,విద్యార్థి ఉద్యమ నాయకులను జైళ్ళలో పెట్టి ఉపా చట్టం క్రింద నిర్బంధించిందని. ఆనాడు కాంగ్రెస్‌కు, ఇందిరాగాంధీకి అనుకూలంగా ఆర్ఎస్ఎస్ వ్యవహరించిన తీరును ఆనాడే సుబ్రహ్మణ్యస్వామి బయటపెట్టాడు.హిట్లర్ వారసత్వంతో కూడిన బిజెపి ఈనాడు కూడా ప్రజాఉద్యమాలను అణిచివేస్తున్నది. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, మతోన్మాద భావాలతో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్నదని.ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎట్లయితే పోరాటం చేశారో, ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న బిజెపి నియంతృత్వ, నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వున్నది. ఆనాడు ఎమర్జెన్సీలో సిపిఎం నాయకులు పెద్దఎత్తున ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు. కేరళలో ప్రజలు ముందుండి పోరాటం చేశారు. ఎకె గోపాలన్ పార్లమెంటులో నిరసన వ్యక్తం చేశాడు. సిపిఎం నాయకులనందరినీ నిర్బందించి జైళ్ళలో పెట్టిన పరిస్థితి ఆనాడు కొనసాగింది. దాన్ని ఎదుర్కొని సిపిఎం పోరాడిరది. ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ పేరుతో ఈ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలనంతా సంఘటితం చేసి, ఈ నయా ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరంవున్నదని . ఈ నేపథ్యంలో దేశవ్యాప్తతంగా సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సెమినార్ పిలుపునిస్తున్నాం అని తెలియచేసారు . ఈ కార్యక్రమంలో సంకె రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,గుమాస ప్రకాష్,ఎర్మ పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,నాయకులు %వీ%.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ షురూ.

ఏటూరునాగారం(ములుగు) జూన్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లాలోని ఎటూర్ నాగారం గ్రామంలో నిర్వహించబడుతున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ ఈ నెల 26 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కళాశాలలో బి జెడ్ సి ,ఎం బి జెడ్ సి, ,ఎంపీసీఎస్, బీ ఏ,(హెచ్ఈ పి), బి కాం (జనరల్, )బి కాం (సి ఏ) గ్రూపు ల లో ఖాళీలు ఉన్నాయి ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలతో ఏటూర్ నాగారంలోని డిగ్రీ కళాశాలలో హాజరుకావాలని ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి తెలిపారు .మరింత సమాచారం కోసం ఈ కింది నంబర్లకు సంప్రదించగలరు 8332864686,,9515960845.

# బిఆర్ఎస్వి బడిబాట కార్యక్రమం







బి ఆర్ ఎస్ వి బడి బాట కార్యక్రమంమందమర్రి టౌన్ జూన్ 25 (తెలంగాణ పత్రిక)శ్రీయుత గౌరవనీయులైన మందమర్రి ఎం ఈ ఓ గారి కి నమస్కరించి వ్రాయునది ఏమనగా ..

అయ్యా .విషయం :ప్రభుత్వ ప్రైవేట్ విద్య సంస్థలలో నేలకొన్న సమస్యల గురించి .ప్రభుత్వ పాఠశాలు కళాశాలలు జూన్ 12తారీఖున తరగతులు ప్రారంభం అయిన ఇంత వరకు పాఠ్య పుస్తకాలు ఇవ్వడంలో జాప్యం వహించడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం ..అలాగే మధ్యన భోజన విషయంలో శుభ్రత పాటించక పోవడం ,ఇప్పటికి ప్రభుత్వ బాడులో టాయిలెట్స్ లేకపోవడం శోచనీయం ..విద్య సంస్థలలో ఎప్పటికి విద్యార్థులకి తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష వైఖరికి నిదర్శనం,సరైన అట స్థలం విశాలమైన తరగతి గదులు ఉండవలసిన అవసరం ఉన్న 70%పాఠశాలలో అట స్థలాలు లేకపోవడం దారుణం, ప్రైవేటు విద్యాసంస్థలు రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ముసుగులో పెద్ద మాఫియా నడుస్తుందని పేద ,మధ్య తరగతి విద్యార్థులే లక్ష్యంగా అధిక పీజులు వసూల్ చేస్తూ ఆర్థిక లూటీ చేస్తున్నారనీ ,బుక్స్ ,యూనిఫామ్ కచ్చితంగా తమ దగ్గరే తీసుకోవాలని ఒత్తిడి తెచ్చి పీజులకి సంబంధం లేకుండా 15000నుండి 20000వేల వరకు అధిక భారం మోపుతున్నారు ..ఎలాంటి అర్హత లేని వాళ్ళతో క్లాస్ లు చెప్పిస్తూ ,ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నారు.కావున ఈ సమస్యలపైన చర్యలు తీసుకోవాలని ,డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి, బి ఆర్ ఎస్ వై సోషల్ మీడియా నాయకులు,ఎండీ, ముస్తఫా, బట్టురాజ్ కుమార్, తోట సురేందర్, సిపెల్లి సాగర్, మాసు వెంకటేష్, ముల్కల రమేష్, శనిగారపు అరుణ్, బోరిగం ముకేష్, ఎండీ సన్ను, అబి, వంశీ, చారి, పాల్గొన్నారు

# విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజం పై డ్రాయింగ్ ఎగ్జామ్



- ఎస్సై వెంకటకృష్ణ..

తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ 25(డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఎలా నిర్మించాలి అనే దానిపై తల్లాడ మండలంలోని బాల భారతి విద్యాలయం నందు పిల్లలకు డ్రాయింగ్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న స్కూల్ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం పై డ్రాయింగ్ ఎగ్జామ్ రాశారు చదువుకునే పిల్లలు డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడకుండా మంచి లక్షణాలు అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ఎంతోమంది యువత మాదకద్రవ్యాలకు బానిస అవ్వడం వలన ఆందోళన కలుగుతుందన్నారు.పిల్లల భవిష్యత్తుకు చదువు ముఖ్యమని ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలభారతి స్కూల్ యాజమాన్యం సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి యువత విద్యార్థులు సహకరించాలి








- అంతర్జాతీయ డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో పాల్గొన్న
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 25:అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. నిషేధిత మత్తు డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్డిపిఎస్ చట్టం–1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని కోరారు.అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యా నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్ ను తనిఖీ చేసిన.. డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ - ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం ఐపిఎస్

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక ) జూన్ 25 మెడికల్ స్టూడెంట్స్ కు అన్నీ రకాల వసతులను కలిపించాలి, నాణ్యమైన విద్యను భోదించాలి.. జిల్లా హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి, హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.. ఈ రోజు తేది: 25.06.2025 నాడు సంగారెడ్డి జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాలను సందర్శించిన డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ %c% ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం ఐపిఎస్ గారు. ఈ సందర్భంగా మెడికల్ విద్యార్థులకు ఉండవలసిన కనీస వసతులు క్లాస్ రూమ్స్, మెడికల్ ల్యాబ్స్, విద్యార్థుల హాస్టల్ రూమ్, తదితర వసతులను ఆయన తనిఖీ చేశారు. ఆనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. భోజనం, నాణ్యతను, క్లాస్ భోదించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని,



విలువలతో కూడిన విద్యను అందించాలని కళాశాల యాజమాన్యాయానికి సూచించారు. యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా పోలీసుశాఖ కో-ఆర్డినేషన్ తో విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా హాస్పిటల్ ను సందర్శించి, హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రతను, పురుషుల, మహిళల వర్డ్ పరిశుభ్రత, ఐ.సి.యు లో ఉండవలసిన అత్యవసర సదుపాయాలను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందించే ఆహారం తయారీ నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఎఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధురి, సూపరింటెంట్ అనిల్ కుమార్, సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్...

- పదిమంది కిడ్నీ రాకెట్ ముఠా ఆరుగురు అరెస్ట్ నలుగురు పరారీ -
- నిందితుల వద్ద 7 సెల్ ఫోన్లు -
- అధికారులకు సంబంధించిన రబ్బర్ స్టాంపులు మరియు ఒక ఇంక్ ప్యాడ్ స్వాధీనం

కోదాడ : జూన్ 25 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )చట్ట విరుద్ధంగా కిడ్నీ మార్పిడి చేయిస్తున్న పదిమంది సభ్యులు ముఠాగా ఏర్పడి డయాలసిస్ పేషెంట్లను టార్గెట్ చేసుకొని మోసం చేస్తున్న ముఠాను బుధవారం కోదాడ పట్టణ డిఎస్పి కార్యాలయం నందు మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం సంబంధించిన వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి విజయవాడలో గల డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ కిడ్నీ బాధితులతో పరిచయం పెంచుకొని కిడ్నీ మార్పిడి చికిత్స చేయిస్తామని నమ్మబలికి బాధితుల దగ్గర పెద్ద మొత్తంలో డబ్బు తీసుకొని కిడ్నీ మార్పిడి చికిత్సకు అవసరమైన క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసి బ్లడ్ శాంపిల్స్ మార్పి డిఎన్ఏ కలిసే విధంగా రిపోర్ట్ తెప్పించుకొని ఆపరేషన్ కు బాధితున్ని కిడ్నీ డోనర్ ను తయారు చేసి హాస్పిటల్ లో ఆపరేషన్ ఫీజు కట్టకుండా వెళ్ళిపోయి ఆ డబ్బు మొత్తం ను అందరు కలిసి పంచుకోవడం జరిగిందని తెలిపారు. 2024 డిసెంబర్ నెలలో కోదాడ పట్టణ శ్రీరంగాపురానికి చెందిన సత్తూరి నరేష్ కు విజయవాడలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడానికి అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి వారి స్టాంపులను గుంటూరులో తయారు చేయించి సర్టిఫికెట్ల పై వేసి 22 లక్షల రూపాయలు తీసుకొని హాస్పిటల్లో ఆపరేషన్ చేసే సమయంలో డాక్టర్ కు డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు ఇప్పటివరకు మొత్తం పదిమందికి కిడ్నీ మార్పిడి చికిత్స చట్ట విరుద్ధంగా చేయించడం జరిగినట్లు తెలిపారు. ఈ కిడ్నీ రాకెట్ ముఠాలో పదిమంది లో ఆరుగురిని అరెస్ట్ చేయగా



నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి కేసును సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు వారి సిబ్బంది, మరియు కోదాడ టౌన్ సిఐ శివ శంకర్ నాయక్, ఎస్సై సుధీర్ కుమార్, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందులను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# 27న ఇందిరా పార్క్ వద్ద జరిగేధర్నాను విజయవంతం చేయండి

- డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు.. ఆవాల నరహరి

హుజురాబాద్ జూన్ 25 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అన్నారు. బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లిలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని , విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతివ్వకూడదని ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన




ఉపాధ్యాయులను నియమించాలని, విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసి , ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 27 నా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షులు వేణుమాధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. సమ్మయ్య, పి . రాజయ్య, పి . రాజు , కుమారస్వామి, రవికాంత్ రాజు , పద్మ , విజేందర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



**- రాయికోడ్ ఎస్సై నారాయణ**

రాయికోడ్ మండల ప్రతినిధి, జూన్, 25 (తెలంగాణ పత్రిక):యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాయికోడ్. ఎస్ఐ నారాయణ సూచించారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మత్తు పదార్థాలకు అలవాటు పడితే జరిగే అనర్ధాలను వారికి వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్, మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆగని రేషన్ బియ్యం దందా



తల్లాడ,(తెలంగాణ పత్రిక) జూన్25 తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామంలో మంగళవారం రాత్రి అక్రమంగా నిల్వచేసిన 10 క్వింటాల రేషన్ బియ్యం నీ ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది పట్టుకున్నారు ముద్దనూరు గ్రామానికి చెందిన రామారావు (లేటు) అనే వ్యక్తి ఇల్లు కుటుంబీకులు అమెరికా వెళ్లిన నేపథ్యంలో ఖాళీగా ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో రేషన్ బియ్యాన్ని స్టాక్ పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటకృష్ణ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తుల కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటో బోల్తా! తృటిలో తప్పిన ప్రమాదం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ని ఇండియన్ బ్యాంక్ సమీపంలో, ప్రధాన రహదారిపై ఆటో బోల్తా!తృటిలో తప్పిన ప్రమాదం. రోడ్డుపై గుంతలతో ఆటో బోల్తా పడినట్టు తెలుపుతున్న స్థానికులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా - కొర్ర నాగు నాయక్




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 25:హైదరాబాదులో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భవన్ లో ఏఐబిఎస్-ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ సపావత్ రాములు నాయక్ , జిల్లా అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ నాయక్ వారి చేతుల మీదగా మిర్యాలగూడ నియోజక వర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొర్ర నాగు నాయక్ కు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# 27.న ప్రజా వేదిక...

గుండాల, తెలంగాణ పత్రిక:ఈనెల 27న 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. దేవేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ 01.04.2024 నుండి31.03.2025 వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో జరిగిన పనులపై తేదీ.18.06.2025 - 26.06.2025 వరకు మండలంలోని 20 గ్రామాల్లో 07 సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ చేయడం జరిగిందని మండల ప్రజలు, రైతులు,అధికారులు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

# క్షయ వ్యాధి, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో నిరంతర కృషి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలన, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమా లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని, జిల్లాలో ప్రతి గ్రామంలో వనరబుల్ గ్రూప్స్ వ్యక్తులను గుర్తించి, వారంలో రెండు రోజులు క్యాంపు మోడ్ మొబిలైజేషన్ ద్వారా ఆర్బిఎస్కే వాహనాలు, 108 వాహనాలలో తీసుకువచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరు నాగారంలో, జిల్లా లోని ప్రధాన ఆసుపత్రులలో వారికి ఎక్స్రే రే తో పాటు సిబినాట్ పరీక్షలను చేయించాలని, అప్పుడే ఎక్కువ మందికి టీబీ వ్యాధిని గుర్తించవచ్చునని తెలిపారు. క్షయ వ్యాధి వ్యాప్తి నిరోధించడం పట్ల అవగాహన కల్పించడంతోపాటు మంచి పోషకాహారాన్ని అందించాలని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. అనంతరం వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ డయేరియా లాంటి వ్యాధుల నియంత్రణ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయడం, సర్వేలో





పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు జ్వరం ఉన్నచో వారిపై ప్రత్యేక వైద్య సేవలను అందించాలని, ప్రతి రోజు 20 ఇంటింటి సందర్శనలో లార్వా డివాటరింగ్ చేయడం, దోమల అభివృద్ధి అరికట్టే చర్యల పట్ల అవగాహన పెంపొందించడం, ఆశా కార్యకర్తల" డ్రైబిడే" , ఫీవర్ సర్వేలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారులు, సూపర్వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయడం లాంటి కార్యక్రమాలతో కీటక జనత వ్యాధులను అరికట్టవచ్చునని వివరించారు. ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపి,పి యం పి లు ఆర్హతకు మించి వైద్యము చేయకూడదని అధిక మోతాదులోయాంటీబయాటిక్ మందులను రోగులకు ఇవ్వకూడదని, మండల పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ మండలంలోని గ్రామ కార్యదర్శులతో మీటింగును నిర్వహించుకొని గ్రామాలలో నీ సానిటేషన్, పరిశుభ్రతపై చర్చించుకొని ప్రత్యేకమైన కార్యాచరణతో దోమల అభివృద్ధి నివారణ చర్యలు అంటీ లార్వా స్ప్రే , ఆయిల్ బాల్ వేయడం త్రాగునీటిని క్లోరినేషన్ చేయడం లాంటి కార్యక్రమాలతో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించవచ్చునని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల పరిధిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ రాజ్ సిబ్బందితో సమన్వయ పర్చుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల కు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ పాకెట్లను నిల్వ ఉంచుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్, జిల్లా ఉపవైద్యా ఆరోగ్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్ , డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఏ యం ఓ దుర్గారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బిఎస్కే ఎం సి హెచ్ ప్రోగ్రాం వైద్యులు మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఆరోగ్య కార్యకర్తలు టీబి ప్రోగ్రాం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి....

**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూన్ 25భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు.బుధవారం రోజున మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు.అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్,డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ






చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు.ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు.అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం...

**- బోయిన్ పల్లి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం....!!**

**-వర్షాకాలం ప్రజలకు తప్పదా..పెనుముప్పు..??**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్25 తెలంగాణ పత్రిక :న్యూ బోయిన్ పల్లి సెవెన్ టెంపుల్ రోడ్డులోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద విద్యుత్తు లైట్ స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు మీటరు బాక్సుకు మూత లేకపోవడం తో తీగలు స్తంభాన్ని తగులుతున్న,విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలువిమర్శిస్తున్నారు.గత కొన్ని రోజులుగా దీన్ని ఆనుకుని చెరుకురసం బండి నిర్వహిస్తున్న రాబోయే బోనాల జాతరకు బ్యానర్లు లైటింగ్ ఏర్పాట్లు చేస్తారు.ఈ స్తంభానికి మీటరు బాక్సు తీగలు తగలడంతో వైర్లు వేలాడుతూ ఏదైనా విద్యుతాఘాతం తో జరిగే ప్రమాదం సంభవిస్తే మనిషి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. దగ్గర లోనే పోచమ్మ ఆలయం ఉన్నది, వందలాది మంది భక్తులు,వాహనదారులు ఈరోజు పై ప్రయాణం సాగిస్తారు.విద్యుత్తు శాఖ అధికారులు మీటరు బాక్సుకు రక్షణ ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వర్షం కురిసిన సమయంలో స్తంభాన్ని ముట్టు కుంటే షాక్ కొడుతోందని,అన్ని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ఈ సమస్యను పరిష్కరించాలని పుర ప్రజలు కోరుతున్నారు..



# కొత్తగూడెం ఓబిలోబి రిజిస్టర్ ప్రకారం స్థానికులకే అవకాశం ఇవ్వాలి





**- ప్రైవేట్ సంస్థలు సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోలేను ఐ ఎఫ్ టి యు డిమాండ్**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెంలో కొత్తగా రాబోతున్న ఓబీ సౌదా కంపెనీ స్థానికులకు అవకాశం ఇవ్వాలని అలా కాదని సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానికేతరులకు ఎక్కువ అవకాశం కల్పిస్తే ఆ కంపెనీలపై పోరాటం తప్పదని,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ- ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండి రాసుద్దీన్,ఏ వెంకన్న, లు పిలుపునిచ్చారు. కొత్తగూడెం రైటర్ బస్తి ఐఎఫ్టియు కార్యాలయం నందు రీజియన్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ మోత్కూరి మల్లికార్జున రావు అధ్యక్షులు జరిగిన ఈ జనరల్ బాడీలో వారు ముఖ్యవక్తులుగా పాల్గొని ప్రసంగిస్తూ సింగరేణిలో లేని కొత్త ఆనవాయితీని ఈ సౌదా కంపెనీ తీసుకొస్తూ ఉందని ఇది రేపు మిగతా ప్రైవేటు ఓబి కంపెనీలకు కూడా అలవాటు అయ్యే ప్రమాదం ఉందని దీన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.కొత్తగూడెం ఓపీలు 600 మంది కార్మికులు గతంలో భూములు కోల్పోయి నిర్వాసితులుగా మారి అక్కడ ఓబీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.అలాంటి కార్మికులు ఈనాడు ప్రైవేట్ ఏజెన్సీ రూపంలో అప్లై చేసుకోండి అంటే అక్కడ ఉన్న వారందరికీ చదువు రాదని ఎక్కడైతే ఓపెన్ కాస్ట్ తీస్తున్నాము అక్కడే ఉండి ఆధారాలు సేకరించాలని వారన్నారు.సౌదా కంపెనీ స్థానికులకు అందరికి అవకాశాలుయాలని బి రిజిస్టర్ ప్రకారం అవకాశాలు కల్పించాలని వారు అన్నారు.2019 తర్వాత ఖాళీగా ఉండటం వల్ల వీళ్లకు వీటిసి మెడికల్ లేదని అప్లికేషన్లు తీసుకొని వీటిని మెడికల్ ఆ కంపెనీ ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్, మోత్కూరి మల్లికార్జున రావు, వాసం, అశోక్, శ్రీనివాస్, చందర్, నరేష్, రమేష్ వెంకన్న,రాజు,విజయ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు. విప్లవాభినందలతో ఎన్ సంజీవ్ కార్యదర్శి.

# ఆంధ్రజ్యోతి పత్రికా విలేఖరి పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జూన్ 25ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరిపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దౌర్జన్యంగా దాడి చేయడాని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ పార్టీ నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నటువంటి జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ అన్యాయంగా ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు పై దాడులకు తెగబడుతున్న అధికార పార్టీ కార్యకర్తలు కళ్ళుండి చూడలేని చెవులు ఉండి వినలేని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు జిల్లా మంత్రి సీతక్క గారు ఇకనైనా ఇటువంటి సంఘటనలు ఇకముందు ఎప్పుడు పునావృతం కాకుండా వెంటనే పోలీసులకు ఆదేశాలు జారీ చేసి దాడి చేసినటువంటి నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి బాధిత విలేకరికి న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు.

# సబ్ జైల్ ను సందర్శించిన వైద్యులు




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 25 జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ ను పట్టణంలోని ప్రముఖ వైద్యులు సందర్శించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, ఖిలాగడ్డ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ జైలును సందర్శించి అందులో ఉన్న ఖైదీలకు మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి వారికి వివరించారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే సామాజిక ఆర్థిక మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధుల గురించి వారికి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్ మొగిలేష్ హెడ్ వార్డర్ మజారుద్దీన్ వార్డెన్ నరేష్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# బావిలో పడి రైతు మృతి...



గుండాల, తెలంగాణ పత్రిక బావిలో పడి రైతు మృతి చెందిన ఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నూనెగూడెం గ్రామానికి చెందిన రైతు తూనం. నర్సయ్య(70) బావిలో పడిన దూడని తీసే క్రమంలో అదుపుతప్పి బావిలో పడి మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు కు తరలించారు నర్సయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .

# సాయిబాబా ఆలయానికి ఛత్రి బహూకరణ



శివంపేట/తెలంగాణ పత్రిక25 శివంపేట మండల కేంద్రం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దత్తాత్రేయ సాయిబాబా విగ్రహానికి హైదరాబాద్ మౌలాలి వాస్తవ్యులు పలుగుల కృష్ణవేణి మరియు పురుషోత్తం దంపతులు శ్రీ సాయిబాబా విగ్రహానికి ఆలయానికి 25,000 వేల రూపాయలు విలువ గల ఛత్రి బహుకరించి శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శిరిడి సాయిబాబా కృపకు పాత్రులయ్యారని కృతజ్ఞతతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ జి. శివకుమార్ గౌడ్ ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన ఈ దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బిబి రాజుపల్లి మాజీ సర్పంచ్‌కు నీవాళులు

### - శవాల పైన రాజకీయాలు చేయడం మానుకోవాలి

గొల్లపల్లి జూన్ 25 తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గొల్లపల్లి మండలం బిబి రాజు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య అతని మామిడి తోటలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోగాచనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొని చెయుత నియ్యాల్సిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం సరయిన పద్ధతి కాదు. బిబి రాజు పల్లి మాజి సర్పంచ్ అతను గడిచిన 10 సంవత్సరాలలో సర్పంచ్ గా కొనసాగలేదు అంతకంటే ముందుగానే పది సంవత్సరాల ముందు అతను తన యొక్క గ్రామానికి సర్పంచిగా సేవలు అందించిన అదేవిధంగా అతనికి ఏదైతే గ్రామానికి సంబంధించిన పనులు చేశాడో ఆ పనులు కాంగ్రెస్ పార్టీ 2023 వ సంవత్సరంలో అధికారంలో అంటేరాక ముందే అతనికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ 2023 అసెంబ్లీ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని ఫేక్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు



గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ లోటు చేసి చిన్న బిన్నం చెంసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే నైతిక హక్కు లేదు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 25 మంది సర్పంచులు ఆత్మ హత్య చేసుకోవడం ,నిన్న సమావేశం నిర్వహించిన మాజీ సర్పంచులు ఎక్కడ ఉన్నారు..?గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ 2023వ ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మరియు గ్రామాలలో ఉన్నటువంటి సంఘ భవనాలకు ఫేక్ ప్రొసిటింగ్స్ చిన్న బిబి రాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేసినప్పుడు గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు బిల్లులు చెల్లి లేకపోయింది? గత ప్రభుత్వం యొక్క తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరియు కాంగ్రెస్ పార్టీని బదునం చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం హెచ్చరించారు ఇటువంటి అసత్య ప్రచారాలు మానుకొని ప్రజలకు ఏమైనా ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొక్కుల ,జలంధర్,మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సరసాని తిరుపతి రెడ్డి పురం శెట్టి వెంకటేశం,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న, కొండ వెంకటేష్ గౌడ్ కాశా గంగాధర్, పస్తాం నారాయణ చెవుల మద్ది గంగాధర్, రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ నల్ల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# .మెట్టుపల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ

మెట్టుపల్లి, 24, జూన్, ( తెలంగాణ పత్రిక ).మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం సహాయనిది చెక్కులను 28,60000. లక్షల రూపాయల విలువ గల కోరుట్ల నియోజకవర్గ గ్రామ పట్టణ లకు చెందిన 52.లబ్దిదారులకు సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. అనంతరం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మాట్లాడుతూసి ఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని పేదవారు అత్యవసర చికిత్స పొంది నా వారికి ఎంతో లబ్ధి చేకూరుస్తుందని ఇది నిరుపేద కుటుంబాలు అప్పుల బారిన పడకుండ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇటువంటి కార్యక్రమంలో ఎక్కువ నిధులు కేటాయించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలు రైతులు ఆనందంగా ఉన్నారని, సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రైతు భరోసా భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారంఎన్నో పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,మాజీ సర్పంచ్



బుడత సుదర్శన్, సింగరపు అశోక్, కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేశ్,పిట్టల వెంకటేష్,శ్రీనివాస్,రెండ్ల వెంకటేష్,కనుక దినేశ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం అన్నదాత ఎదురుచూపు..!

### - మొహం చాటేసిన రుతుపవనాలు ఆందోళనలో అన్నదాతలు.!!

హుస్నాబాద్, జూన్ 25 (తెలంగాణ పత్రిక)జూన్ నెల ముగుస్తున్న వర్షాల జాడ లేకపోవడంతో అన్నదాత ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడింది.ఈ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తాయని పంటలు బాగా పండుతాయని ఆశతో ఎదురుచూసిన రైతులకు నిరాశే మిగిల్చే దిశగా వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మే నెలలో దాదాపుగా వర్షాభావం బాగానే ఉన్నా ఆ తర్వాత వర్షాలు కురిసే అవకాశం లేకుండా పోయింది.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతం పూర్తిగా మెట్ట ప్రాంతం కావడంతో ఇక్కడ రైతులు పూర్తిగా వర్షాభావ పరిస్థితిపై ఆధారపడి పంటలను సాగు చేస్తూ ఉంటారు. కాబట్టి వర్షాలు పడితే తప్ప పంటలు పండవని రైతులు వాపోతున్నారు.ఈ సంవత్సరం రుతుపవనాలు సరైన సమయంలో రాకపోవడంతో, రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తూ ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు వేసిన తర్వాత వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కోసం రైతులు ఎదురుచూపులు



చూస్తున్నారు.రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ముందుగా కురిసిన వర్షాలకు కొంత మేరకు రైతులు విత్తనాలు నాటినప్పటికీ దాదాపుగా పూర్తిగా మొలకెత్తలేదని,వర్షాలు లేకపోవడం వల్ల ఇప్పటికే విత్తనాలు వేసిన రైతుల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.వర్షాలు లేకపోవడంతో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు



చేసినప్పటికీ, పంటలు వేయలేకపోతున్నారు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.అప్పులు తెచ్చి మరీ విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పటికీ వర్షాలు కురవకపోతే ఆర్థికంగా అప్పులు పెరిగి నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు.

# మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవంబర్–డిసెంబర్ మాసాల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత మరియు కాయల దశలో ఉండటంతో, ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు.

**నీటి నిల్వ నివారణ...**

వర్షాకాలంలో తోటల్లో నీరు నిలవకుండా చూడాలి. మీరు నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోవడం, తెగుళ్లు వ్యాపించడం జరుగుతుంది కాబట్టి నిల్వకుండా చేయాల్సిన అవసరం ఉంటుంది. దానికిగాను ఉపాధి హామీ పథకం కింద 12%ఇ%12 మీటర్ల నీటి కుంటలు తవ్వించుకోవాలి. లేకపోతే రైతులు స్వయంగా చిన్న గుంటలు (3%ఇ%3 మీటర్లు) తవ్వి నీరు పారేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.తేమ నిర్వహణ: వర్షాల మధ్య ఎండలు పడటం వల్ల తోటలో తేమ లోపించే అవకాశం ఉంది. కాయల దశలో తేమను నిలుపుకోవడం అత్యవసరం. తేమ/ నీరు సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి .

**ఎరువుల వినియోగం...**

పుష్పోత్పత్తి మరియు కాయల అభివృద్ధి దశలో మొక్కలకు పశువుల ఎరువు (5–10 కేజీలు), యూరియా (100 గ్రా), పొటాష్ (50 గ్రా) ఇవ్వాలి. లేదా డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు 19:19:19 లేదా 13:0:45 వారానికి ఒకసారి ఇవ్వాలని సూచించారు.కలుపు నివారణ: పోషకాలు కలుపులకు పోకుండా, ప్రతి వారం తోట పరిశీలించి కలుపును తొలగించాలి.

**పురుగు నియంత్రణ:....**

ఆకులను తినే గొంగళి పురుగుల నియంత్రణకు ( 15 రోజులకు ఒకసారి ) వేప కషాయం పిచికారి చేయాలి. అవసరమైతే నిపుణుల సూచనల మేరకు ప్రోక్లైమ్,డెలిగేట్,కోరఏజెన్ వంటివి వినియోగించాలి.

**తెగుళ్ల నివారణ: ...**

ఆకుమచ్చ తెగుళ్ల నియంత్రణకు వేప నూనె 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. లేదా కార్బెన్డజిమ్, మంకోజెబ్ వంటి మందులు నిపుణుల సలహాతో వాడాలని




సూచించారు .రైతులు ఈ సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు.ప్రతి మండల వ్యవసాయ అధికారి (ఏ ఓ), విస్తరణ అధికారి (ఏ ఈ ఓ ) గ్రామస్థాయిలో ఈ సూచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సందేహాల నివృత్తికి అధికారుల అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



కోరుట్ల (తెలంగాణ పత్రిక )జూన్ 25 కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ప్రతి గ్రామంలో సి,సి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలిపినరు. వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ రికార్డును, పరిసరాలను తనిఖీ చేసారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డ్,ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.

# కలెక్టర్ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 25(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గత సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పనులపై మరియు తక్కువ ధరకే ఇసుక కొనుగోలు జరగాలని కొన్ని గ్రామాలకు దగ్గర్లో ఉన్న వాగులో నుండి రీచ్ అందించాలని, బాలికల జడ్పిహెచ్ఎస్ పాఠశాల, బాలుర పాఠశాల,రెండు స్కూళ్ళ ఒకే దగ్గర మెర్జ్ చేయాలని పాఠశాలలో సీసీ కెమెరాలు మరియు గ్రౌండ్ చదును చేయాలని ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు మిడిదొడ్డి భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులకు పాల్పడుతున్న బాలమిత్ర విద్య సంస్థలు సీజ్ చేయాలి




**- ఎస్ బీ ఐ వినియోగదారుల సేవా కేంద్రంలోనే దర్జాగా నోటుబుక్ ల వ్యాపారం.**
**- తన ఇంట్లోనే స్కూల్ నిర్వహణ**

– సంబంధిత అధికారుల కనుసైగల్లో జరిగిన పట్టింపు ఎక్కడ...?


ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 25(తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలమిత్ర ప్రైవేట్ పాఠశాలను తన సొంత ఇంటిని పాఠశాలగా మార్చుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అన్నారు.ఇదే కాకుండా బాలమిత్ర పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను ఎస్ బి ఐ వినియోగదారుల సేవా కేంద్రంలో నిలువ ఉంచారని సమాచారం మేరకు అందులో పనిచేస్తున్న వర్కర్ ను అడగగా అవి బాలమిత్ర పాఠశాలకు సంబంధించిన పుస్తకాలని స్పష్టంగా వివరించారు.ఉన్నతధికారులు స్పందించి అక్రమంగా పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలా అక్రమంగా ఫీజుల దోపిడీకి తల్లిదండ్రుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న బాలమిత్ర పాఠశాలలను సీజ్ చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెతుకు అజయ్,నాయకులు అభి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు... అందని ద్రాక్షేనా.!?










**- ఆందోళన చెందుతున్న అసలైన అర్హులు...!**
**- అధికారుల పర్యవేక్షణ పారదర్శకంగా లేనట్టేనా.?**
**- జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు పట్టాలు అందించే చర్యలు చేపట్టేనా!?**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 25 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి అధికారులంతా పర్యవేక్షించి ఇందిరమ్మ కమిటీల ద్వారా జాబితాలు సేకరించి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులందరికీ అవకాశం కలుగుతుందనుకుంటే... అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అందని ద్రాక్షగా దూరమైంది. అనర్హులు ఇందిరమ్మ పట్టాలు పొందుకోవడంతో.. కనీసం నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్న అర్హులు తమకు ఇళ్ల నిర్మాణం పట్టాలు రాలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాల తీరుపై

**' తెలంగాణ పత్రిక ' అందిస్తున్న ప్రత్యేక కథనం...**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులను గుర్తించేందుకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల చొప్పున పూర్తి సబ్సిడీతో ఇంటి నిర్మాణం చేసేందుకు శ్రీకారం చుట్టింది. అదేవిధంగా దళితులకు రూ.6 లక్షల చొప్పున పూర్తి సబ్సిడీతో ఇంటి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో 653, గజ్వేల్ నియోజకవర్గంలో 639, సిద్దిపేట నియోజకవర్గంలో 439 గ్రామాలలో మొదటి విడతగా 1731 ఇండ్లను కేటాయించింది. కాగా ఇటీవల రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా (సిద్దిపేట జిల్లా) ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గంలో పట్టాలను పంపిణీ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో 2299, సిద్దిపేట నియోజకవర్గంలో 2401, దుబ్బాక నియోజకవర్గంలో 1964 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించారు. ఇదిలా ఉండగా ఈ పట్టాలు పంపిణీ వరకు ఆశతో ఎదురుచూస్తున్న నిజమైన అర్హులు ఊహించని పరిణామం చవిచూడాల్సి వచ్చింది. రెండవ జాబితాలో వారి పేర్లు రాకపోవడంతో ఒక్కసారిగా నిరాశకులోనైనా నిజమైన పేదలు, అర్హులు బిక్కుబిక్కుమంటూ గుండెలు బాదుకుంటున్నారు. దరఖాస్తులు పెట్టుకున్న తమకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తే ఎందుకు ఇలా జరిగిందని ఆందోళన చెందుతున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వ అధికారులు దరఖాస్తుదారుల దగ్గరకు వచ్చి వారి పరిసరాలను, పరిస్థితులన్నీ పరిశీలించి ఫోటోలు తీసుకుని వెళ్లారు. తప్పకుండా మీకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని చెప్పిన అధికారుల మాటలు నమ్మి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు వారి ఇష్టారాజ్యంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని చెప్పడంలో సందేహం లేదని స్పష్టం అవుతోంది. అసలైన అర్హులకు రాకుండా ఇదివరకే అన్ని సౌకర్యాలతో ఇంటిని కలిగి ఉన్నవారికి అదనంగా మరో ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు పెట్టుకున్న వారికి పట్టాలు ఇచ్చి... అసలే ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్న అర్హులకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు. దీనికి బాధ్యులు ఎవరనేది అర్థం కావటం లేదని సందేహంతో సంకోచిస్తున్నారు. జిల్లాలో అనర్హులను గుర్తించి వారి పట్టాలు రద్దు చేస్తూ... నిజమైన అర్హులను గుర్తించి పట్టాలు అందించి ఇంటి నిర్మాణానికి సహకరించాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హులను గుర్తించి పట్టాలు అందించాలని కోరుతున్నారు.అవకాశం ఉంటే చాలు అస్సలు వదిలిపెట్టేది లేదు... అందిన కాడికి దండుకుందామనే తీరును తలపిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పోటీ పడుతున్నట్టుగానే ఉందని చెప్పాలి.

**నాకు ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ ఇవ్వండి**
**( బోదాసు రేణుక, 3వ వార్డు- సిద్దిపేట)**

మాది సిద్దిపేట కేసీఆర్ నగర్, మాకు ఇల్లు లేదు.. ఇల్లు కట్టుకునే కనీస స్తోమత కూడా లేదు. నా భర్త చనిపోయాడు. కనీసం పింఛను కూడా ఇవ్వడం లేదు. నాకు ఒక పాప ఉంది . ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ ఇవ్వాలని కోరుతున్నాను.

**ఇండ్లు ఉన్నోళ్లకే పట్టాలిచ్చిండ్రు... మాకెందుకు ఇయ్యలేదు.**
**(శివరాత్రి నర్సవ్వ, 3వ వార్డు- సిద్దిపేట)**

ఇండ్లున్నొళ్ళకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిండ్రు. నాకు ఇద్దరు కొడుకులు. మాకు ఉండేందుకు ఇల్లు లేదు.. బాత్రూం కూడా లేదు.. బయటకు వెళ్తే పబ్లిక్ తిడుతుండ్రు. మాకు ఇల్లు, బాత్రూం కట్టుకునే పరిస్థితి లేదు. సార్లు వచ్చి రాసుకునిపోయిండ్రు. మాకు ఎందుకు ఇయ్యలేదు అనేది మాకు అర్థమైతలేదు. మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నాను.

# పరిశ్రమల స్థాపన తోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది

**- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ( డి. ఈ. ఈ. టి ) నమోదుకు చర్యలు చేపట్టాలి.**
**- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి టీజీ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు అని అన్నారు. వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన స్థాపనకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా టీజీ ఐపాస్, టీప్రైడ్, పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డిఆర్డిఏ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీజీ ఐపాస్ కింద పరిశ్రమలకు కావలసిన వివిధ రకాల అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా వయోజన మరియు జీవనజ్యోతి బీమా యోజన పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకల తయారీ తో షెడ్యూల్ నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ మరియు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఏ రంగంలో శిక్షణ అవసరము తెలుసుకొని ఆ రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో బయోచార్, ఏబిసిడి డ్రైవ్ లు పై అవగాహన కల్పించాలన్నారు. ఐ టి ఐ లు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు నవ లిమిటెడ్ వారు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జిల్లాలోని ఐటిఐ విద్యను చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా జిల్లా వ్యాప్తంగా యువతకు వ్యవసాయ రంగ పరిశ్రమల పై శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ (డి. ఈ. ఈ. టి ) ఈ యాప్ లో నమోదు అవ్వడం ద్వారా విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలను అర్హత ప్రకారం ప్రైవేటు రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు




వారధిగా ఇది పనిచేస్తుందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఉపాధి కోర్సులను చదివిన విద్యార్థులు డి ఈ ఈ టి లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులందరూ దీనిలో నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, మైనింగ్ ఏడి దినేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఏటా300 బెనిఫిట్, 25% ఇంక్రిమెంట్, ఐదు సంవత్సరాలకు గ్రేట్ చేంజ్

**- న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చండి.!**
**- వెలి జర్ల వెంకటేశ్వర హేచరీస్ (ఈపీపీ) ఎదుట నిరసన ధర్నా.**

తెలంగాణ పత్రిక:షాద్ నగర్ జూన్ 25 ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో వెంకటేశ్వర హేచరీస్ కంపెనీ ఉద్యోగులుతమకు దక్కాల్సిన హక్కులను కంపెనీ నిర్వాహకులు కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ...ఫరూక్ నగర్ మండలం వెలి జర్లలోని 1 వెంకటేశ్వర హాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈపీపీ) ఎదుట గత 9 రోజులుగా కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత సంవత్సరం డిమాండ్లను నెరవేర్చాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టాం... కానీ అప్పుడు నామమాత్రంగా హామీ ఇచ్చారు. కానీ నేటికీ నెరవేర్చకపోవడంతో వెలి జర్ల వెంకటేశ్వర హేచరీస్ కంపెనీ (ఈపిపి) ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.మా డిమాండ్లు ఏవీ కొత్తవి కావు. ప్రతి సంవత్సరం కనీసం 300 సర్వీస్ బెనిఫిట్స్ పెంచాలి. 25 శాతం ఇంక్రిమెంట్ అమలులోకి రావాలి. అలాగే, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కోసారి గ్రేడ్ చేంజ్ ఉండాలి. ఇవన్నీ కార్మికుల మౌలిక హక్కులే అని పేర్కొన్నారు.సీనియార్టీ ఉన్నా,తమకు దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాదాపు ప్రతి కార్మికుడికి 15 నుండి 30 సంవత్సరాల పైగా సేవా అనుభవం ఉన్నప్పటికీ తమకు న్యాయం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏటా శ్రమించి సంస్థ అభివృద్ధిలో



భాగస్వాములం అయ్యాం. కానీ ఇప్పుడు కంరెంపెనీ యాజమాన్యం మా కష్టాన్ని పట్టించుకోవడం లేదని తెలిపారు.మేము శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం. కానీ సంస్థ యాజమాన్యం తమ పలుకుబడితో పోలీసులను ఉపయోగించి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు.తాము చర్చలకు ఎల్లప్పుడూ సిద్ధమేనని, కానీ సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం బాధాకరమని పేర్కొన్నారు.తమ డిమాండ్లపై యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేకపోతే నిరసనలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## నూతన సిఐని సన్మానించిన జర్నలిస్టులు



ఇబ్రహీంపట్నం జూన్ 25 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నూతన సీఐ మహేందర్ రెడ్డిని మంగళవారం రోజు ఉదయం ఇబ్రహీంపట్నం సీతారాంపేట్ జర్నలిస్ట్ కాలనీ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిడికిలి ఛానల్ సీఈవో చీమల కృష్ణ యాదవ్,నవతెలంగాణ జర్నలిస్టు పల్నాటి జగన్,విజేత జర్నలిస్టు హనుమంతు సుదర్శన్,మీనాక్షి టీవీ సిఎండి పాండురంగారెడ్డి,జర్నలిస్టు టుడే ఛానల్ సొప్పరి యాదగిరి పాల్గొన్నారు.

## డివైడర్ కు ఇరువైపులా సమానంగా రోడ్డు వెడల్పుతో పాటు నిర్మాణ పనులు చేపట్టాలి



ఇల్లంతకుంట జూన్ 25 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డివైడర్ ఆనుకొని ఒకవైపు 25 ఫీట్లు రోడ్డు నిర్మాణ జరిగింది. అదునూగా 6 ఫీట్లు డ్రైనేజీ కూడా ఉన్నది. డివైడర్ మరో దిక్కు రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోయాయి. గ్రామ కార్యదర్శి గతంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇంటి యజమానులకునోటీసులు ఇచ్చిన వారు సెట్ బ్యాక్ అవటం లేదు. మంగళవారం రోజు గ్రామపంచాయతీ సిబ్బందితో మార్కింగ్ చేయడం జరిగింది. అధికారులు రోడ్డు వెడల్పు పనులు చేపడుతారా లేక అలాగే వదిలేస్తారా. రోడ్డుకు ఒక వైపు ఒక రూలు మరోవైపు ఇంకో రూల అని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు. రోడ్డుకు ఇరువైపులా సమానంగా రోడ్డు వెడల్పు పనులు చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సోనాల మండల మహర్ సంఘం నూతన అధ్యక్షుడు నీ సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 25 :- సోనాల మండల మహర్ సంఘం అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన శంకర్ గారిని సోనాల మండల కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సత్కరించారు, అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మరియు మన గ్రామ అభివృద్ధి కి నా వంతుగా ఎల్లవేలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గుడాల శేఖర్, పాక్స్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు భోజన్న,తుల అజయ్, మహేష్, రాజేష్, సుధీర్, అమృత్ రావ్, జ్ఞానేశ్వర్, గంగాధర్,అంకుష్, ప్రభాకర్, శ్యామ్ రావ్, బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ విద్యార్థిని కి లాసెట్ ప్రవేశ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



బోథ్,జూన్ 25, తెలంగాణ పత్రి బోథ్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఎల్పుల రుతిక లాసెట్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో 120 మార్కులకు గాను 85 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచింది. బోథ్ గ్రామానికి చెందిన ఎల్పుల రాజశేఖర్, దీప ల ఏకైక కుమార్తె రుతిక హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ లో ఎంఈసీ పూర్తి చేసింది. కాగా న్యాయశాస్త్ర విద్య చదివి లాయర్ అవ్వాలనే ఆశయంతో చదివి లాసెట్ ప్రవేశ పరీక్షలో ఏకంగా రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించింది. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, విజ్ఞాన్ అకాడమీ సహకారం వల్లే మొదటి ర్యాంకు వచ్చిందని రుతిక పేర్కొన్నారు. ఈ సదర్భంగా రుతికకు గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.ర్యాంక్

# పూర్తి సంసిద్ధంగా జిల్లా విపత్తు నిర్వహణ బృందం

**- జిల్లా నందు 20 మంది సిబ్బందితో పటిష్టంగా విపత్తు నిర్వహణ బృందం నిర్వహణ.**

**- వరదలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసరంగా స్పందించేందుకు డిడిఆర్ఎఫ్ బృందం.**

**- అత్యాధునిక పరికరాలతో, డిడిఆర్ఎఫ్ పరికరాలను పూజ చేసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ.**

**- సాత్నాల ప్రాజెక్టు నందు బృంద సభ్యులతో శిక్షణలో పాల్గొని సిబ్బందికి సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.**

**- రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగానే డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధం**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 25 :-రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ దూర దృష్టితో, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒకవేళ చోటు చేసుకున్న ఎడల ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా కాపాడడానికి జిల్లా విపత్తు నిర్వహణ బృందం (డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 20 మంది పోలీసు సిబ్బందితో పక్కా ప్రణాళికతో పటిష్టంగా ఉందని తెలిపారు. ఈరోజు స్థానిక సాత్నాల ప్రాజెక్టు వద్ద జిల్లా పోలీసు అధికారులతో మరియు విపత్తు నిర్వహణ బృందంతో జిల్లా ఎస్పీ పరికరాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. తదుపరి బోటు నందు ప్రయాణించి శిక్షణ సిబ్బందికి ప్రత్యేకంగా సూచనలు ఇచ్చి అత్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ విపత్తు నిర్వహణ బృందం జిల్లాలో ఒక రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి ఆధ్వర్యంలో 20 మంది పోలీసు సిబ్బందితో శిక్షణ పూర్తి అయి, ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో వరదలు సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, రోడ్లపై చెట్లు విరిగిపడ్డ సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమదైన శైలిలో వ్యవహరిస్తూ ప్రజలకు పోలీసులు మీకు ఉన్నాం అంటూ రక్షణ కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా ఇల్లు కూలిపోయిన సందర్భంలో ఎలాంటి తుఫానులు సుడిగాలులు సంభవించిన రోడ్డు స్తంభించిపోయినప్పుడు చెట్లు విరిగిపడ్డప్పుడు ఈ బృందం ఆస్తి నష్టం రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలను చేపడుతుందని తెలిపారు. ఈ డిడిఆర్ఎఫ్ బృందం వద్ద రెస్క్యూ బోటు, మోటార్ మిషన్, మెడికల్



స్ట్రక్చర్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్, వుడ్ కట్టర్స్ మిషన్ లాంటివి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు ఆపత్కాల సమయంలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండా జిల్లా పోలీసుల ద్వారా ప్రత్యేకంగా ఈ బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ బృందం హైదరాబాద్ నందు వారం రోజులు పాటు శిక్షణ తీసుకొని అత్యవసరంగా స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు డి సాయి నాథ్, కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్, డిడిఆర్ఎఫ్ బృంద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల గ్రామ సంఘాల పతాధికారులు తోడ్పాటు అందించాలి

**- స్టేట్ సిఆర్పి ఓ కవిత ఎండి రషీదా.**

బోథ్, జూన్ 25,తెలంగాణ పత్రికఆర్థికంగా సామాజిపరంగా వెనుకబడిన స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి గ్రామ సంఘాల పదాది కారుల తోడ్పాటు అందించి సంఘాల బలోపేతోకానికి కృషి చేయాలని స్టేట్ సిఆర్పి ఓ కవిత ఎండి రషీదా కోరారు. ఆదిలాబాద్ జిల్లా బూత్ మండల్ మహిళా సమాఖ్య కార్యాలయంలో రెండవ రోజు గ్రామ సంఘాల పతాధికారుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పదాది కారులైన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి,పదాధికారుల పట్టుదలతో కృషి చేయా లని రాష్ట్ర సిఆర్పిలు పిలుపు నిచ్చారు. రాష్ట్ర సిఆర్పిలు ఓ కవిత, ఎండి రషీదా రెండు రో జుల గ్రామ సంఘాల పదాధి కారుల శిక్షణ కార్యక్రమం ముగింపులో భాగంగా బోథ్ మండలంలోని 22 గ్రామసంఘాలలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులకు గ్రామ సంఘాల పతాధికారుల విధులు బాధ్యతలు గ్రామ సంఘాల పనితీరు లావాదేవీలు కమిటీలో ఏర్పాటు గ్రామ సంఘాల పర్యవేక్షణ సిబిఆర్ సమావేశాలు పంచ సూత్రాలు గ్రామ సంఘాల జరిగే లావాదేవీలు పుస్తక నిర్వహణ గ్రామ సంఘాలలో వినియోగించే పుస్తకాలు రకాలు గ్రామ సంఘాలు జరిగే లావా దేవిలు గ్రామ సంఘాలలో జరిగే లావాదేవీలలో జరిగే మంచి చెడుల పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఆర్పీలు కవిత ఎండి రషీత మాట్లాడుతూ. 2025 26 సంవత్సరానికి మండలంలోని గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పతాధికారులకు నూతన బైలా ప్రకారం వారు ఎన్నుకునే పద్ధతి పదవి కాలము బైలా పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామ సంఘాల పతాధికారులు విద్యాపరంగా నైపుణ్యం పరంగా వాక్యాచతుర పరంగా ఏ గ్రామ సంఘాల పతాధికారులు బలంగా ఉంటారు ఆ గ్రామ సంఘాలు ఎప్పుడు బలంగా ఉంటాయని ఆ గ్రామ సంఘం పరిధిలో ఉన్న అన్ని సంఘాలకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన వ్యక్తిగత భీమా బ్యాంకు రుణాల వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ స్త్రీనిధి రుణాలు ఏ విధంగా పొందాలి తిరిగి ఏ విధంగా రుణాలు చెల్లించాలి తీసుకున్న అప్పులకు పుస్తక నిర్మాణ ఎలా చేసుకోవాలి వ్యక్తిగతంగా ప్రతి లావాదేవికి ప్రతి సభ్యురాలు వ్యక్తిగతంగా లావాదేవీలు నిర్వహించుకోవాలని పతాధికారులకు వివరించారు. గ్రామ సంఘాలలో జరిగే ప్రతి లావాదేవీలు గ్రామ సంఘం సమావేశంలో అందరి సమక్షంలో చర్చించాలని అన్ని అంశాలు పూర్తిగా సమావేశ పుస్తకాలలో వివరంగా రాసి అందరి సమక్షంలో ఆమోదం పొందాలని అప్పుడే లావాదేవీలు జరగాలని అన్నారు. ప్రతి విషయం పైన ఇతరులపై ఆధారపడి మోసపోవద్దని ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటే మీకు కూడా లావాదేవీల పైన అవగాహన వస్తుందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించినప్పుడే గ్రామ సంఘాలలో ఉన్న సంఘాలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామ సంఘాల పరిధిలో ఉన్న అన్ని సంఘాల ను పరివేక్షించవలసిన బాధ్యత గ్రామ సంఘాల పతాధికారులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో సంఘాల పనితీరును బ్యాంకు రుణాలు స్త్రీనిధి రుణాలు సిఐఎఫ్ రుణాలు మొండి బకాయిలు నడవని సంఘాల పైన చర్చించాలని అన్నారు. గ్రామ సంఘం పరిధిలో ఉన్న ప్రతి సంఘాన్ని గాడిలో పెట్టవలసిన బాధ్యత గ్రామ సంఘాల ఓబీలపై ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయాలపైన శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో ప్రతి మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బట్టలు కుట్టే కార్యక్రమాన్ని పెట్రోల్ బంకులు మహిళా క్యాంటీన్లు పెట్రోల్ బంకులు బస్సులు రుణాల అందించి మహిళలకు యజమానులుగా కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని నైపుణ్యాన్ని ఉపయోగించి కోటేశ్వర్ కావాలని అన్నారు. రెండవ రోజు ఈ శిక్షణ కార్యక్రమంలో 22 సంఘాల నుంచి 61మంది గ్రామ పతాధికారులు ఏపీఎం మాధవ్ సీసీలు గంగాధర్ లచయ్య సంజీవ్ విజయలక్ష్మి షేక్ బాయి. సుభద్ర పోసమ్మ మౌనిక బిక్క గంగాధర్ కార్యాలయ అకౌంటెంట్ సర్వేశ్వర్ అశోక్ జ్యోతి వర్మ ఆఫీస్ బాయ్ పోశెట్టి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# 29వ తేదీన కోడెల పంపిణీ కార్యక్రమం

**- అర్హులైన రైతులు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి**

**-%ఌ% ఆలయ ఇన్చార్జి ఈవో**



**రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి**

వేములవాడ, జూన్,25, తెలంగాణ పత్రిక. ఈ నెల 29వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 250 కోడెలను ఆదివారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ %ట్టుజూం://టీుయిఖ-ఖుంఅతీఎఱకీశ్రీ.వశ్రీఖఅస్త్రుఖు.ప్రశీజ.ఱఅ%/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చనిస్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# సంగారెడ్డిమెడికల్ కళాశాలను తనిఖీ చేసిన డిజి

సంగారెడ్డి జూన్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం. సంగారెడ్డి లోని మెడికల్ కళాశాలను డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ కాసిం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రావడం తెలిసిన జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య స్వాగతం పలికారు ఒక మొలకను ఇచ్చిడిజి గారికి స్వాగతం పలికారుఅలాగే జిల్లా ఎస్పీ పరితోష్పంకాస్ కూడా పాల్గొన్నారు. విద్యార్థులకు ఉండవలసిన కనీస వసతులు, క్లాస్ రూమ్స్ మెడికల్ ల్యాబ్స్, హాస్టల్ రూమ్ పరిశీలించారు, సంగారెడ్డి మెడికల్ కళాశాలను సందర్శించిన వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ ఆస్పత్రిలో మౌలిక వసతుల పరిశీలన. మెడికల్ కళాశాల బోధన ఆసుపత్రుల్లో మౌలిక వసతులు. కల్పన కోసం పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కమిటీ సభ్యులు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లు, బోధన ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగు కోసం కోరిన కళాశాల విద్యార్థులు. అలాగే డీజీ మాట్లాడుతూ మెడికల్ స్టూడెంట్సు అన్ని రకాల వసతులను కల్పించాలని నాణ్యమైన విద్యను బోధించాలని జిల్లా హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం సేవలను అందించాలని,





హాస్పిటల్ పరిసరం ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన తనిఖీ చేశారు. ప్రతి మెడికల్ కళాశాలలో ఉండవలసిన వసతులన్నీ ఉండాలని లేని చొ కఠిన చర్యలు తీసుకోబడతాయని డీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ జిల్లా కలెక్టర్ మరియు అదన కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

# సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్.,**

**లివచ్చే 6 నెలలలో ప్లాన్ అఫ్ యాక్షన్ లిడ్రగ్స్ నియంత్రణ ను ప్రతిఒక్కరు కఠినంగా నియంత్రించాలి**

**- ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి**

**- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి**

**- నెల వారి సమీక్ష సమావేశం లో బోధన్ డివిజన్ అధికారులకు పలు సూచనలు చేసిన**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 25:నేడు పోలీస్ కార్యాలయంలో కమిషనరేటు పరిధిలోని నేరాల నియంత్రణ కొరకు సంబంధిత బోధన్ డివిజన్ ఎ.సి.పి , సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు మరియు ఎస్.ఐలతో సమీక్ష సమావేశం నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నేడు పోలీస్ కార్యాలయంలో బోధన్ డివిజన్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఈ దిగువ తెలిపిన విషయాలు చర్చించినారులివచ్చే ఆరు నెలల లో ప్రతి ఎస్ హెచ్ ఓ లక్ష్యాలు పెట్టుకొని నేరాల నియంత్రణ కోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ నేరాల నియంత్రణ కోసం పూర్తిగా కంట్రోల్ ఉండేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బందోబస్తును సమర్ధవంతంగా నిర్వహించేటట్లు సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్ మొదలగునవి ఒక ప్రణాళిక ప్రకారంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించాలనిలిప్రాపర్టీ అఫెన్సులలో ఉన్న ట్రెండ్ అర్థం చేసుకొని పాట్రోలింగ్ విధానంలో మార్పుల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగిందిలిరోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రతి ఎస్ హెచ్ ఓ అధికారికి వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ చోట రోడ్డు ప్రమాదాలు జరగకుండా కావలసినటువంటి ఏర్పాట్లు చేసి, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని తెలియజేశారులిపోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందిలిఅండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాటలికోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయుటలిమహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహాకారాం అందించాలని తెలియజేశారులిఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన "విచారణ" పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారులిసైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సూచించారులిగేమింగ్ యాప్ల పట్ల ప్రజలు మెసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యాక్రమాలు నిర్వహించాలని తెలిపారులిమట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన " నిఘా " ఏర్పాటు మరియు లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయడలిపెండింగ్ లో ఉన్నఎన్. బి. డబ్ల్యూస్ల పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాట గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారలిసైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించాల లిఅన్ని పోలీస్ స్టేషన్ పరిదులలో " పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయా లలో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయుటలిఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో" నిఘా వ్యవస్థ పటిష్ట పర్చడములిడయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు.ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి , ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు మరియు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీ శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రపంచంలో సేవ భావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్



**- సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి**

**- 320జి డిస్టిక్ గవర్నర్ ఎన్ వి రావు**

రాయికల్ జూన్ 25(తెలంగాణ ప్రతిక)ప్రపంచంలోని 210 దేశాలకు పైగా సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అని 320జి డిస్టిక్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 2024- 25 సంవత్సర కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. లయన్స్ క్లబ్ ప్రధానంగా ఆరోగ్యం, విద్య, పర్యావరణం, విపత్తు సహాయం,మానవతా సహాయం వంటి రంగాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.లయన్స్ క్లబ్ అనేది ఒక అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ అని ఇది వివిధ దేశాలలో అనేక క్లబ్లను కలిగి సేవ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.లయన్స్ క్లబ్ తమ ప్రాంతంలోని అవసరాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్, వాసం స్వామి,కొత్తపెల్లి రంజిత్,బొడ్డం అంజిరెడ్డి,కటకం కళ్యాణ్, కొమ్మ కంటి నవీన్,ఏలిగేటి అనిల్,గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా సామాజిపరంగా వెనుకబడిన స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి గ్రామ సంఘాల పతాధికారులు గ్రామ సంఘాల పతాధికారులు తోడ్పాటు అందించాలి

**- స్టేట్ సిఆర్పి ఓ కవిత ఎండి రషీదా.**

**- రాష్ట్ర సిఆర్ పిలు కవిత, రషిదా**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 25 :-ఆర్థికంగా సామాజిపరంగా వెనుకబడిన స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి గ్రామ సంఘాల పదాది కారుల తోడ్పాటు అందించి సంఘాల బలోపేతోకానికి కృషి చేయాలని స్టేట్ సిఆర్పి ఓ కవిత ఎండి రషీదా కోరారు. ఆదిలాబాద్ జిల్లా బూత్ మండల్ మహిళా సమాఖ్య కార్యాలయంలో రెండవ రోజు గ్రామ సంఘాల పతాధికారుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పదాది కారులైన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి,పదాధికారుల పట్టుదలతో కృషి చేయా లని రాష్ట్ర సిఆర్పిలు పిలుపు నిచ్చారు. రాష్ట్ర సిఆర్పిలు ఓ కవిత, ఎండి రషీదా రెండు రో జుల గ్రామ సంఘాల పదాధి కారుల శిక్షణ కార్యక్రమం ముగింపులో భాగంగా బోథ్ మండలంలోని 22 గ్రామసం ఘాలలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులకు గ్రామ సంఘాల పతాధికారుల విధులు బాధ్యతలు గ్రామ సంఘాల పనితీరు లావాదేవీలు కమిటీలో ఏర్పాటు గ్రామ సంఘాల పర్యవేక్షణ సిబిఆర్ సమావేశాలు పంచ సూత్రాలు గ్రామ సంఘాల జరిగే లావాదేవీలు పుస్తక నిర్వహణ గ్రామ సంఘాలలో వినియోగించే పుస్తకాలు రకాలు గ్రామ సంఘాలు జరిగే లావా దేవిలు గ్రామ సంఘాలలో జరిగే లావాదేవీలలో జరిగే మంచి చెడుల పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఆర్పీలు కవిత ఎండి రషీత మాట్లాడుతూ. 2025 26 సంవత్సరానికి మండలంలోని గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పతాధికారులకు నూతన బైలా ప్రకారం వారు ఎన్నుకునే పద్ధతి పదవి కాలము బైలా పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామ సంఘాల పతాధికారులు విద్యాపరంగా నైపుణ్యం పరంగా వాక్యాచతుర పరంగా ఏ గ్రామ సంఘాల పతాధికారులు బలంగా ఉంటారు ఆ గ్రామ సంఘాలు ఎప్పుడు బలంగా ఉంటాయని ఆ గ్రామ సంఘం పరిధిలో ఉన్న అన్ని సంఘాలకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన వ్యక్తిగత భీమా బ్యాంకు రుణాల వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ స్త్రీనిధి రుణాలు ఏ విధంగా పొందాలి తిరిగి ఏ విధంగా రుణాలు చెల్లించాలి తీసుకున్న అప్పులకు పుస్తక నిర్మాణ ఎలా చేసుకోవాలి వ్యక్తిగతంగా ప్రతి లావాదేవికి ప్రతి సభ్యురాలు వ్యక్తిగతంగా లావాదేవీలు నిర్వహించుకోవాలని పతాధికారులకు వివరించారు. గ్రామ సంఘాలలో జరిగే ప్రతి లావాదేవీలు గ్రామ సంఘం సమావేశంలో అందరి సమక్షంలో చర్చించాలని అన్ని అంశాలు పూర్తిగా సమావేశ పుస్తకాలలో వివరంగా రాసి అందరి సమక్షంలో ఆమోదం పొందాలని అప్పుడే లావాదేవీలు జరగాలని అన్నారు. ప్రతి విషయం పైన ఇతరులపై ఆధారపడి మోసపోవద్దని ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటే మీకు కూడా లావాదేవీల పైన అవగాహన వస్తుందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించినప్పుడే గ్రామ సంఘాలలో ఉన్న సంఘాలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామ సంఘాల పరిధిలో ఉన్న అన్ని సంఘాల ను పరివేక్షించవలసిన బాధ్యత గ్రామ సంఘాల పతాధికారులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో సంఘాల పనితీరును బ్యాంకు రుణాలు స్త్రీనిధి రుణాలు సిఐఎఫ్ రుణాలు మొండి బకాయిలు నడవని సంఘాల పైన చర్చించాలని అన్నారు. గ్రామ సంఘం పరిధిలో ఉన్న ప్రతి సంఘాన్ని గాడిలో పెట్టవలసిన బాధ్యత గ్రామ సంఘాల ఓబీలపై ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయాలపైన శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో ప్రతి మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బట్టలు కుట్టే కార్యక్రమాన్ని పెట్రోల్ బంకులు మహిళా క్యాంటీన్లు పెట్రోల్ బంకులు బస్సులు రుణాల అందించి మహిళలకు







యజమాలుగా కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని నైపుణ్యాన్ని ఉపయోగించి కోటేశ్వర్ కావాలని అన్నారు. రెండవ రోజు ఈ శిక్షణ కార్యక్రమంలో 22 సంఘాల నుంచి 61మంది గ్రామ పతాధికారులు ఏపీఎం మాధవ్ సీసీలు గంగాధర్ లచయ్య సంజీవ్ విజయలక్ష్మి షేక్ బాయి. సుభద్ర పోసమ్మ మౌనిక బిక్క గంగాధర్ కార్యాలయ అకౌంటెంట్ సర్వేశ్వర్ అశోక్ జ్యోతి వర్మ ఆఫీస్ బాయ్ పోశెట్టి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పంపిణీలో రేవంత్ సర్కార్ రికార్డు



**- రైతు భరోసా పంపిణీలో రేవంత్ సర్కార్ రికార్డుజిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

కామారెడ్డి,జూన్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం పంట పెట్టుబడి సాయం రైతు భరోసా కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రెట్కెతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమలు చేస్తూ దాంట్లో భాగంగా రైతు భరోసా పెట్టుబడి సాయం రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదు చేసిందన్నారు గత ఏడేళ్లలో ఎప్పుడు లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడమే నిదర్శనమన్నారు సాగులో ఉన్న ప్రతి గుంట భూమికి నిధులు జమ చేసారని ఎకరాకు రూ 6,000 చొప్పున ప్రజా ప్రభుత్వం నిధులు జమ చేసి రికార్డు సృష్టించిందని అన్నారు రైతుల సంక్షేమంలో రాజీ లేకుండా వ్యవసాయాన్ని పండుగలా చేసే ఆలోచనతో "రైతే రాజు" అనే నినాదంతో, ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు దేశంలో ఏక్కడ లేని విధంగా రైతులు పండించిన సన్నధాన్యం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తుంది తెలంగాణ ప్రజా ప్రభుత్వమే అని కొనియాడారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి 27న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**- టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్**

కామారెడ్డి ,జూన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యాయులకు , విద్యాభిమానులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాల ఆవరణలో ఈనెల 27న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించి ఉపాధ్యాయులతో టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యా కార్పోరేటీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20% నిధులు విద్యకు కేటాయించాలని ,రాష్ట్రంలో విదేశీ మరియు ప్రైవేటువిశ్వవిద్యాలయాలను అనుమతించకూడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని ,నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను ను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవుల జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయరామరాజు టీటీయూ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్ ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షుడు రాము నరేందర్ శ్యామ్ నారాయణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

**- మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి.**



దుబ్బాక, జూన్25(తెలంగాణ పత్రిక):రాయపోల్ మండల కేంద్రంలోనీ కేజీబీవీ పాఠశాలలో అటెండర్(1) డే వాచ్ ఉమెన్ (1) హెడ్ కుక్(1) పోస్టులు ఖాళీగా ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ కేజీబీవీ పాఠశాలలో పోస్టులకు దరఖాస్తుల ను చేసుకోవడానికి తాత్కాలిక ప్రాతిపదికన పని చేసేందుకు స్థానికులైన మహిళలు కావాలని పేర్కొన్నారు. హెడ్ కుక్ పోస్ట్ కి ఏడవ తరగతి చదివి, 300 మందికి వంట చేయగల సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. డే వాచ్ ఉమెన్, అటెండర్ పోస్టుకు పదవ తరగతి చదివిన వారు అర్హులని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 26 నుండి మే 03 వరకు దరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున అర్హులైన మహిళలు వెంటనే దరఖాస్తు చేసుకోగలరని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూ, డెమో నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు.

# చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



బోయినపల్లి (తెలంగాణ పత్రిక,జూన్,25) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులతో బోయినిపల్లి ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చేది తరగతి గదిలో ఉపాధ్యాయుడే అని తాసిల్దార్ నారాయణ రెడ్డి, అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తును ఉజ్వల జీవితం గా తీర్చి దిద్దుకోవాలని ఉద్బోధించారు. తదుపరి చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 100% మార్కులు సాధించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘునాథ్ ను ఉపాధ్యాయులను విద్యార్థులను మెమెంటో, మోడల్స్ తో సత్కరించడం జరిగింది. చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ సి. రామ రాజు జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు సిలువెరి సంపత్, తదితరులు పాల్గొని ప్రసంగించారు

# వికలాంగుల సంక్షేమమే యం బి కె సొసైటీ లక్ష్యం




ధర్మసాగర్ జూన్ 25 తెలంగాణ పత్రిక: వికలాంగుల సంక్షేమమే మామిడి బత్తుల బాలకృష్ణ సొసైటీ లక్ష్యంమని ఆర్గనైజర్ బాల్ చందు విష్ణుదాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ కాలనీలోని ఆయన స్వగృహంలో నిరుపేద కుటుంబ సభ్యుడైన రేణికుంట్ల జోగయ్యకు వీల్ చైర్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు మామిడిబత్తుల యుగేందర్ స్మారకార్థం ఆయన కుమారులు మామిడిబత్తుల బాలకృష్ణ వినోద్ బాబులు వికలాంగుల సహాయార్థం వారికి కావలసిన కనీస అవసరాలు బట్టలు చెప్పులు వీల్ చైర్స్ స్టాండ్ ను వారి అవసరార్థం యం.బి.కె సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో హసన్పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన రేణిగుంట్ల జోగయ్య అనారోగ్యంతో ఆయన ఎడమ కాలు పూర్తిగా తీసివేయడంతో వారికి అందుబాటులో ఉన్న వీల్ చేరును స్టాండ్ ను ఆయనకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మానవసేవే దేవుని సేవగా నిరుపేదలకు ముఖ్యంగా వికలాంగులకు ఇలా సహాయం చేయడమే కాకుండా వారికి ఉచితంగా ఆటో సౌకర్యం కూడా ఈ సొసైటీ కల్పిస్తుందని అన్నారు. ఇలాంటి మరెన్నో సహాయాలు చేసేందుకు నిర్వాహకులైన మామిడిబత్తుల బాలకృష్ణకు వినోద్ బాబులకు ఆ దేవుడు మంచి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు దయచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కోశాధికారి ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు....

**- టూ టౌన్ సీఐ ప్రతాప్ యువతకు పిలుపు**
**- సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 25 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచనల తో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమైన సందేశం అందించారు. ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలి.డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ,వీటి నుంచి యువతను కాపాడుకోవాలి" అని తెలిపారు.గంజాయి వంటి మాదకద్రవ్యాలు



రవాణాకు సులభ మార్గాలనీ, విద్యార్థులు,యువత వీటికి బలవుతున్నారనీ,మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ,ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందని అన్నారు.అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ,ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. డ్రగ్స్‌కి బలైపోకుండా మీ భవిష్యత్తును కాపాడుకోనీ విజేతలుగా ఎదగండి"



అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసులు ముందుగానే తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, ప్రజల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలు అభినందనీయంగా నిలుస్తున్నాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి...

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 25 (తెలంగాణ పత్రిక):సీజనల్ వ్యాధులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కే .హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందిస్తున్న వివిధ ఆరోగ్య సేవలపై జిల్లా కలెక్టర్ కే. హైమావతి బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముందుగా క్షయ వ్యాధి కార్యక్రమంలో భాగంగా టిబి ముక్తి అభియాన్ పైన జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య సేవల గురించి, ప్రోగ్రామ్ ఆఫీసర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు, అనంతరం టిబి స్క్రీనింగ్ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు, అనంతరం మాతా, శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా, గర్భిణీ స్త్రీ నమోదు దగ్గర నుంచి ప్రసవం అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమీక్షలు నిర్వహించుకోవాలని ఆదేశిస్తూ, తద్వారా మాతృ , శిశు మరణాలను మరియు %జ% సెక్షన్ ప్రసవాలను తగ్గించవచ్చని సూచించారు. పీహెచ్సీ వారిగా సంవత్సర కాలంలో జరిగిన శిశు మరణాలపై పూర్తి నివేదికను అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ హెచ్ఐఎంఎస్ సేవలపైన రివ్యూ నిర్వహించారు. అందులో భాగంగా వైద్య అధికారులకు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో , ఓపి సంఖ్య పెంచాలని ఈ సంజీవిని పోర్టల్ లో ఓపి సేవల పొందిన పేర్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని మనకిచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు. ఆర్బిఎస్కెరాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ హాస్టల్స్ లో ప్రత్యేక ఎనిమియా స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించాలని,



అన్ని పాఠశాలల్లో , హాస్టల్లో, క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు ఆరోగ్య సిబ్బందితో పాటు పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి వర్షాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యల పైన, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన సంభవించే సీజనల్ వ్యాధులు (డయేరియా, ఫుడ్ పాయిజనింగ్, మలేరియా, ఫైలేరియా మెదడువాపు, డెంగ్యూ మొదలగు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా హాస్టల్లోని విద్యార్థులకు వేడి చేసి చల్లార్చిన, సురక్షితమైన నీటిని, వేడివేడి ఆహార పదార్థాలను అందించాలని, ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త నమూనాలను ప్రతిరోజు సేకరించి టీ-హబ్ కు పంపిస్తూ, వాటిపైన రెగ్యులర్ మానిటరింగ్ నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. ఎన్ సిడి అసంక్రమిత వ్యాధుల నియంత్ర కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి స్క్రీనింగ్, వ్యాధులు నిర్ధారణ అయినచో సకాలంలో చికిత్స మరియు



ఫాలోప్ నిర్వహించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా అర్హులైన పిల్లలందరికీ సకాలంలో 100శాతం టీకాలు అందించాలని, వివిధ ఆరోగ్య కార్యక్రమాల పనితీరు మెరుగుపరచుకోవాలని, జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాల సేవలో మొదటి స్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషి చేయాలని, తాను ఆకస్మిక తనిఖీకి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తానని సమయపాలన పాటించాలని, పాటించని వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ బి.పల్వాన్ కుమార్, సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ శాంత, ప్రభుత్వ గజ్వేల్ ఆసుపత్రి డాక్టర్ అన్నపూర్ణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్ డాక్టర్ అరుణ్, పిపి యూనిట్, సి హెచ్ సి, ఏరియా హాస్పిటల్, బస్తీ దవాఖాన వైద్య అధికారులు, ఎన్ హెచ్ ఎం డిపిఎం సాయిబాబా, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ విజయభాస్కర్,టీ హబ్ మేనేజర్ అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, ఏవో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆషాడ మాసం...

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,జూన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ఆషాడ మాసం యొక్క విశిష్టతఅనం త ఫలాలనిచ్చే ఆషాఢంచాంద్రమా నం ప్రకారం ఆషాఢమాసం సంవత్సరంలో నాల్గవ మాసం.చంద్రుడు పూర్ణిమ రోజున పూర్వాషాఢ, ఉత్తరా షాఢ నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండటం వల్ల ఈమాసానికి ఆషాడం అని పేరు వచ్చింది.ఈమాసానికేశూన్యమాసమనిపేరు.శుభకార్యాలకు యోగ్యమైనది కాదు. ఈ నెలలోనే పీఠాధిప తులు, సన్యాసులు చాతుర్మాస్య దీక్ష వహిస్తా రు.ఆధ్యాత్మికపరంగా చూస్తే ఆషాఢం అనంత కోటి పుణ్య ఫలితాలు అందించే మాసంగా పేరొందింది.ఈమాసం అమ్మ ఆరాధనకు శ్రేష్ఠ మైనది. గోల్కొండ కోటలోని జగదాంబ ఆల యంలో గురువారం మొదటి బోనాల వేడుకలు ఆరంభమౌతాయి. ఘటం ఎదుర్కోళ్లతో సంబ రాలకు శ్రీకారం చుడతారు.ఈ మాసశుద్ధవిదియ నాడు పూరీ జగన్నాథ రథయాత్ర ఆరంభమ వుతుంది.శుద్ధషష్ఠినాడు స్కంధవ్రతం ఆచరిం చాలని స్మృతికౌస్తుభంఅనేవ్రతగ్రంథంపేర్కొంది. ఆషాఢ శుద్ధ సప్తమిని భాను సప్తమి అంటారు. పురుషార్థ చింతామణిలో ఈనాడు 'వివస్వ న్నమో భాస్కరసోత్పత్తిః' అని పేర్కొ న్నారు. ఇదిసూర్యారాధనకుఉద్దీష్టమైనదినం.తెలంగాణ ప్రాంతంలో బోనాల జాతరను ఘనంగా జరుపు తారు. దీనినే 'బోనాల పండుగ', 'ఆషాఢ జాతర'గా పిలుస్తారు.ఆషాఢ శుద్ధ ఏకాదశినే 'తొలి ఏకాదశి' అనీ, శయనైకాదశి అని కూడా అంటారు. ప్రకృతిలో జరిగే మార్పులకు సంకే తంగా చెప్పు కునే ఈ ఏకాదశినాడు మహావిష్ణు వు క్షీరాబ్ధిలో శయనిస్తాడని పురాణాలుచెబుతు న్నాయి.భగవంతుని సాక్షాత్కారాన్ని నేరుగా పొందడానికే ఏకాదశీ వ్రతం ఎంతగానో తోడ్ప డుతుంది. సతీసక్కుబాయి ఈ తొలి ఏకాదశీ వ్రతం చేసి భగవంతుని అనుగ్రహం పొందిందని పండరీపురంలో తొలి ఏకాదశి నాడు మహోత్స వాలు జరుపుతారు.చాంద్రభాగ నదీ తీరాన పండరీ పురం మహారాష్ట్రలో ఉంది అందు లో కొలువైన విఠలుని ప్రభావం తొలి ఏకాదశినాడే చూడాలి. ఎందుకంటే సతీ సక్కుబాయి ముక్తి పొందింది ఈ ఏకాదశి నాడే.ఏకాదశి అనేది ఎంతటి పుణ్యతిథి అంటే, కృష్ణుడు స్వయంగా తన చెల్లెలు సుభద్రాదేవికి ఈ వ్రత ప్రాశస్త్యం గురించి చెప్పాడట. అంతేగాక ద్వారక నగర వాసులు ఏకాదశ వ్రతాన్ని ఆచరించాలని దండోరా వేయించాడట.ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశి మొదలుకుని కార్తీక శుద్ధ ఏకాదశివరకు నాలుగు నెలలమహావిష్ణువు పాల సముద్రంలో శయనిస్తాడు. ఈ కాలంలో నియమ నిష్ఠలలో, ఆహార విహారాది నియమాలలో, నియమ బద్ధ జీవనంగడిపేవారుశ్రీహరికిప్రీతిపాత్రులవుతారని శాస్త్ర వచనం. తొలి ఏకా దశినానాడు ఈ వ్రతా న్ని కొందరు ఆచరిస్తారు.ఆర్ష వ్మాయ మూల పురుషులు వ్యాసభగవానుని జన్మదినం ఆషాఢ పౌర్ణమి.ఆషాఢ బహుళ అష్టమి రౌచ్య మన్వం తరాది. రేచ్చుడు పదమూడవ మనువు.ఆషాఢ బహుళ అమావాస్య దీప పూజకు ప్రత్యేకమై నది కానీ ఆషాఢమాసం అనారోగ్య మాసం. కొత్తనీరు తాగడంవలన వివిధ రకాల జ్వరాలు, విరేచనాలు, తలనొప్పి మొదలైన రోగాలు వచ్చే మాసం.స్త్రీలు గర్భం ధరించడానికి అనుకూ లమైన కాలం కాదు. అనారోగ్య దినాలలో, అశుభ సమయాల్లో గర్భధారణ జరిగితే ఉత్తమ సంతానం కలగదనే నమ్మకం ఉంది. పైగా ఈ మాసంలో స్త్రీ గర్భం ధరిస్తే ప్రసవ సమయానికి మంచి ఎండాకాలం అవుతుంది. అది తల్లి, పిల్లకు ఎండ తీవ్రత మంచిది కాదు. ఈ నాలుగు నెలల్లో ముఖ్యంగా ఆషాడ మాసంలో మనిషి శరీరంలోని సప్తధాతువులు పూర్తిగా శరీరానికి సహకరించవు. కావున ఆషాఢమాస నెల రోజులు దాంపత్య జీవితానికి దూరంగా ఉండాలని సూచిం చారు.ఈ మాసంలో వర్షపు నీళ్లు భూమి లోనికి ఇంకి భూమిలో వున్న ఉష్ణం అలా పైకి రావడం మూలాన, ఆ ఉష్ణంలో పెరిగి న కూరగాయలు తింటే ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి కూరగాయలలు తినకూడదనే నియమం పెట్టారు. అందుకే ఆషాఢంలో కొత్తగా పెళ్ళైన జంటలు దూరంగా ఉండాలని అంటా



రు.భూమధ్యరేఖకు దక్షిణంగా సూర్య గమనం వుంటుంది. దక్షిణాయన ప్రారంభమాసం ఈ మాసంలోనేఆషాఢమాసంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవాలంటారు. ములగ కూర బాగా తినాలని అంటారు. అనపపప్పు వాడాలంటారు. ఈ మాసంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుంది. ఈ మార్పువల్ల కఫ సంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకు ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. లేతాకు గోరింటాకు పెట్టుకోవడంవల్ల బయటి వాతవారణానికి అనుగుణంగా అది మన శరీరాన్ని కూడా చల్లబరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచే శక్తి కూడా గోరింటాకుకు ఉంది. గోరింటాకు రసంలో యాంటీ బయాటిక్ లక్షణాలు ఉన్నాయి.ఆషాఢమాసంలో శ్రీమహా విష్ణువు నిద్రలోకి వెళ్తాడు కాబట్టి దేవుడి ఆశీ స్సులు అందవని, అందుకే శు భకార్యాలు ఈ మాసంలో చెయ్యరు.పార్వతీదేవి యొక్క అనేక రూపాలకు ఈ మాసంలో వివిధ రూపాల్లో విశేష పూజలు జరుపుతారు.విజయవాడ కనక దుర్గాదేవికి శాకంబరీ అలంకార ఉత్సవాలు ఈ మాసంలోనే జరుగుతాయి.ఈ మాసంలో మూ డవ ఆది వారంనాడు ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారికి బోనాల జాతర వైభవోపేతంగా జరుపుతారు.

# సమస్య పరిష్కరించకపోతే వారి రాజకీయ నాయకుడే కాదు: ఎంపీ ఈటల రాజేందర్






**-119 డివిజన్లో సమస్యలపై దృష్టి పెట్టిన ఎంపీ ఈటల రాజేందర్..**

**- ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్ పల్లిలోఎంపీ ఈటెల పర్యటన...**

**- పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్25 తెలంగాణ పత్రిక : ప్రజలకు నిజంగాసమస్యపరిష్కరించకపోతే వారి రాజకీయనాయకుడే కాదు అన్ని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లిలోని రాజరాజేశ్వరి నగర్ లో కాంటెస్టెడ్ కార్పొరేటర్, బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో 119 డివిజన్ లో సీనియర్ బిజెపి నాయకులు,ఏనుగుల తిరుపతి తో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోడ్లు లేవని,తాగునీరు రోజు రావడంలేదని,డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, కాలనీ సెంటరు ఆకతాయిలకు అడ్డాలుగా మారాయని స్థానిక ప్రజలు,కాలనీ వాసులు ఎంపీ ఈటల వివరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేంద్ర మాట్లాడుతూ మీ ప్రేమకు ధన్యవాదాలు. ఎక్కడికైనా వెళితే వారి సమస్యల గురించే చెప్తారు, కానీ ఇక్కడ ఉన్న వారంతా నా ఆరోగ్యం గురించి కూడా పట్టించుకున్నందుకు ధన్యవాదాలు.హైదరాబాద్ 50 ఏళ్లుగా అభివృద్ధి చెందుతుంది.నాలుగు రకాల ప్రజలు ఇక్కడికి వస్తున్నారు..ఉద్యోగం కోసం వచ్చేవారు, పొట్టచేత పట్టుకుని ఉపాధికి వచ్చేవారు,ఇళ్లలో పనిచేయడం కోసం వచ్చేవారు,ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు, ఈ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం మినీ ఇండియా.ఒక పక్క ఆకాశహర్మ్యాలు.. మరోపక్క స్లమ్ ఉన్నాయి.గ్రామీణ పేదరికం కంటే పట్టణ పేదరికం చాలా భయంకరంగా ఉంటుంది.అపార్ట్మెంట్ కల్చర్ వచ్చి నాలుగు రెట్ల జనాభా పెరిగిన తరువాత కూడా డ్రైనేజీ లైన్ల సైజ్ పెరగలేదు. కొత్త లైన్లు వేయాలని ఈ మధ్యే ధర్నా కూడా చేసాను. స్టామ్ వాటర్ లైన్లు లేవు, వాటిని కూడా కట్టాలని చెప్పాము. ఈ సమస్య సిటీ అంతా ఉంది.దీనిని తప్ప కుండా పరిష్కరించాలి అని ఈటెల అన్నారు. కడుపునొప్పి వస్తె రాత్రి పూట మెడిసిన్ దొరకడం లేదు,కానీ కుతి లేస్తే మద్యం సీసా మాత్రం దొరుకుతుంది.పిల్లలు కూడా మద్యంకి అలవాటు అవుతున్నారు.పిల్లలని వాళ్ళ మానాన వాళ్ళని వదిలిపెట్టకండి,ఏం చేస్తున్నారో దృష్టి పెట్టండి.ఎవరితో స్నేహం చేస్తున్నారు చూడండి.ఇది చాలా ముఖ్యమైన సమస్య. తల్లిదండ్రులు దయచేసి ఆలోచన చేయండి.మంచి చెడు తర్కించండి.లిక్కర్ షాపులు బంద్ చేస్తే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు.మనం పురోగమనంలో లేము, తిరోగమనంలో ఉన్నాము.లిక్కర్ ద్వారా ఆదాయం రావాలని కోరుకోవడం మంచింది కాదు.ఇది ఆదాయం పెరుగుతుంది అంటే సమాజంలో టెన్షన్ పెరుగుతుందని అర్థం. ఎన్నో కుటుంబాలను, సంసారాలని కొల్లగొడితే తప్ప ఈ ఆదాయం రాదు.ఆదాయం పరిశ్రమల,రియల్ ఎస్టేట్,కార్లతో రావాలి, డివిజన్లోకమ్యూనిటీ హాలు కోసం అడిగారు, భూమి ఉంటే వెంటనే హాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తా అన్ని ఈటెల రాజేందర్ అన్నారు.కరోనా వచ్చినప్పుడు నేను ఆరోగ్య మంత్రిగా పనిచేసిన కాబట్టి నా గురించి మీకు తెలుసు.నేను పనులు చేయించడానికి ప్రజలకు నిజంగా,అవసరమైన సమస్యలను పరిష్కరించకపోతే వారి రాజకీయ నాయకుడే కాదు, అందుకే మీరు నాకు సమగ్రంగా సమస్యల చెప్పండి అన్ని ఈటల రాజేందర్ తెలియజేశారు..ఈ సందర్భంగా సాయి పద్మజ ఏవెన్యూ అసోసియేషన్ సభ్యులు ఈటెల రాజేందర్ ను పూలమాలవేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సమతా నగర్ ప్రెసిడెంట్లు రామచంద్రరావు, మధుసూదన్ రెడ్డి,జెవిఆర్ ఎంక్లేవ్ వెంకటేశ్వరరావు,రమేష్ యాదవ్,సాయి పద్మజ ఏవెన్యూ అసోసియేషన్ సభ్యులు,బిజెపి నాయకులు కాంతారావు,వడ్డేపల్లి రాజేశ్వరరావు,శ్రీకర రావు,119 డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్, అమర్ సింగ్,రాథోడ్,రాజు గౌడ్,మహిళా మోర్చా లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఇజ్జత్ నగర్. శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహవం ధ్వంసం చేసినా వారిని కఠినంగా శిక్షించండి.గుడి కమిటీ సభ్యులు..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 25, (తెలంగాణ పత్రికతేదీ24-6-25 మంగళవారం రోజున. రాత్రి సమయంలో. శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ కాలనీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ,గుడిలోని విగ్రహాన్ని. ధ్వంసం చేసి. వేరే విగ్రహాన్ని పెట్టిన దుండగులు,గుడి కమిటీ సభ్యులు మాదాపూర్ పిఎస్ లో. కంప్లైంట్ చేయగా. ఇద్దరినీ అరెస్ట్ చేసినారు పోలీసులు. ధ్వంసం చేసిన. అగ్రకులాలకు చెందిన. శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లాను అడగగా.గత 30 సంవత్సరాల క్రితం దళితులు ప్రతిష్ట చేసిన విగ్రహం ఉండకూడదని ఆలోచనతో. విగ్రహానికి ధ్వంసం చేసి. కొత్త విగ్రహాన్ని. పెట్టినాము అని సమాధానం చెప్పినారు. వీరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని. మాదాపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక దళిత లు బీసీ ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేసి నారు. సానుకూలంగా స్పందించిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి. విచారణ చేస్తూ ఉన్నారు.దళితులు ప్రతిష్ట చేసిన అనే....నేపంతో. అమ్మవారి గుడినిలో విగ్రహాన్ని తొలగించిన. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు కోరుతున్నారు..

# శిలాఫలకానికే పరిమితమైన సమీకృత మార్కెట్..






**- ఎండ వానలోనే కూరగాయలు అమ్మకం..**

**- ఆదాయంపై ఉన్న శ్రద్ధ అవసరాలపై లేకపాయ..**

**- అధికారుల యంత్రాంగం పై స్థానికుల ఆగ్రహం..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రోజువారి సొంత జరుగుతుంది ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ కి తై బజార్ రూపంలో లక్షలు వస్తున్న అధికారులు మాత్రం మార్కెట్ యార్డ్ ను పట్టించుకోకపోవడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపైనే కూరగాయలు విక్రయించడం వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వర్షాకాలం మొదలు కావడంతో వ్యాపారుల బాధలు వర్ణించరానిది, ఈ మార్కెట్ కు ఒక ప్రత్యేకత సంతరించుకుని ఉంటుంది మార్కెట్లో స్వచ్ఛమైన కూరగాయలు వివిధ గ్రామాల నుండి తీసుకువచ్చి ఇక్కడ అమ్మడంతో ఇక్కడ స్వచ్ఛమైన కూరగాయలు లభిస్తాయని నిత్యం చుట్టుపక్కల గ్రామాలతో పాటు పక్క జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు వచ్చేవారికి వాహనం ఏర్పాటు చేసుకోవడానికి పార్కింగ్ లేక ఇబ్బందులు పడుతున్నారు గత పంచాయతీ పాలకవర్గం సమీకృత మార్కెట్ నిర్మించాలని గ్రామపంచాయతీ భవనాన్ని, మార్కెట్ రేకుల షెడ్డును కూల్చివేశారు, కొత్త సమీకృత మార్కెట్ కోసం భూమి పూజ చేసి శిలాఫలకం వేశారు, అంతలోనే సర్పంచి పదవి కాలం ముగియడం, ఎన్నికల కోడ్ రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో మార్కెట్ పనులు చేపట్టలేదు, శిలాఫలకం వేసి 21 నెలలు గడుస్తున్న ఇంతవరకు పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదు అర్థం కావడం లేదంటున్నారు అప్పటిదాకా ఉన్న నీడ కాస్త పోవడంతో కూరగాయల వ్యాపారులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతూ గొడుగులు పెట్టుకొని కూరగాయలు అమ్ముకుంటున్నారు, కూరగాయల సంతలో కనీస అవసరాలు త్రాగునీరు, వాహనల పార్కింగ్, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, గ్రామ పంచాయతీకి టైబజార్ రూపంలో సంవత్సరానికి లక్షల ఆదాయం వస్తున్న కనీస అవసరాలు తీర్చడంలో అధికారులు విఫలమయ్యారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతంలో సమీకృత మార్కెట్ కోసం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నారుం

## జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు

**- కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా**

**- భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**

**-బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూన్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలోని తాడ్వాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమంగా వసూళు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై, కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చేటని, బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ పేర్కొన్నారు. సమాజంలో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై, భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

# విద్యాభివృద్ధికి లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం



మందమర్రి టౌన్ జూన్ 25 (తెలంగాణ పత్రిక) మరణించిన వ్యక్తులను మననం చేసుకోవడం ప్రేమకు నిదర్శనం. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి. మంద మర్రి కి చెందిన దివంగత అసోసియేట్ ప్రొఫెసర్ జి లింగయ్య స్వచ్ఛంద సంస్థ విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు లింగయ్య స్వచ్ఛత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యాసామాగ్రి పంపినకి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు మరణించినటువంటి తన సోదరుడు లింగయ్య విద్య కోసం చేసిన సేవలను మర్చిపోకుండా దానిని అతని సోదరుడు చందర్ ముందుకు తీసుకోవడం మంచి విషయం అన్నారు. విద్యార్థుల ఉజ్జల భవిష్యత్తుకు దివంగత ప్రొఫెసర్ ఎంతగాన కృషి చేశారని తాను కూడా విన్నా అని చెప్పారు. మందమర్రి మండల వ్యాప్తంగా 200 మందికి పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఇతర విద్య సామాగ్రి అందజేయడం మామూలు విషయం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలే లో అధిక శాతం పేద మద్దతుగాతి విద్యార్థులు చదువుకుంటున్నా రూ అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థ ద్వారా సహకారం అందించడం గొప్ప విషయం అన్నారు. మరణించిన సోదరుని జ్ఞాపకాలను మంచిని విద్యార్థులకు తీసుకు వెళుతూ వారికి అండగా వస్తువులను ఉచితంగా అందజేసే సేవా గుణం అతని సోదరుడు చందర్ కు ఉండటం గొప్ప విషయం అన్నారు. ఈ సంస్థకు తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు . తన తండ్రి దివంగత కాక వెంకటస్వామి ప్రజలకు చేసిన సేవలను ముందుకు తీసుకు వెళుతున్నానని చెప్పారు. తన తండ్రి నిలబడుతున్న తన తండ్రి నెలకొల్పిన విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా అటు ప్రజలకు సేవలందిస్తూనే విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి సంబంధించి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని అన్నారు. పాఠశాలలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఓ మంచి కార్యక్రమంలో పాల్గొ పాల్గొన్న అనే అనుభూతి దక్కిందన్నారు. అనంతరం 3 మంది విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఇతర విద్యాసామాగ్రి ఎంఈఓ తో కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులుమంత్రి కి ఘన స్వాగతం పలికారు. ప్రముఖ వేద పండితుడు అనంత ఆచార్యులు ఆశీర్వచనాలు అందజేసి వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద పూజ చేసిన శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడా మంత్రిని ఘనంగా సన్మానించారు. లింగయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంత్రికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి రాజలింగు. తాసిల్దార్ సత్యనారాయణ. స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు చిలుముల శ్రీనివాస్ తుంగపండి శంకర్ భీం పుత్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం.



సంగారెడ్డి జూన్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి మానసిక వికలాంగులకు ఉచితంగా న్యాయ సాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. సంగారెడ్డి లోని సబితా మానసిక వికలాంగుల పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మానసిక వికలాంగులకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. మానసిక వికలాంగులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేముందు అన్ని విధాల పరిశీలించి వారికి మానసికంగా కుంగిపోకుండా మా వంతు కృషి మేము చేస్తామని సబితా మానసిక వికలాంగుల పాఠశాలను పెట్టామని ఇలాంటప్పుడు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఏ విధమైన మానసిక గురిగైన పిల్లలు గాని పెద్దలు గాని వారి ఆరోగ్యపరమైన విషయాల గురించి అడిగి తెలుసుకుని మా వంతు కృషి మేము చేస్తామని ఆమె తెలపడం జరిగినది.

## గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంఘం మండలం కుప్పానగర్ గ్రామంలో గల గుబ్బడి సంఘమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నా టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ కార్యక్రమంలో దత్తగిరి ఆశ్రమ పిఠాదిపతి డా సిద్దరేశ్వర స్వామి మాజీ జడ్పీటీసీ పందారినాథ్ జి.నర్సింలు రాజయ్య సత్యనారాయణ సంగారెడ్డి హన్మన్న పాటిల్ శివకుమార్ శికారి గోపాల్ బసంత్ పాటిల్ మాణిక్ పాటిల్ లక్ష్మణ్ విజయ్ శ్రీశైలం మల్లేశం తదితరులు పాల్గొన్నారు



# పంట పొలాలకు ఇంతవరకు నీటిని విడుదల చేయకపోవడం చాలా విడ్డూరం....

**- మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 25.భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మూసి భీమ లింగం కాల్వ కల్వర్టు పనుల కోసం సుంకిశాల, వలిగొండ గ్రామాల మధ్యన తవ్వకాలు జరిపి ఇంతవరకు పనులు పూర్తి చేయక, కాల్వ కింద ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరు పట్ల మండల శాఖ తరపున రైతులు, భారతీయ జనతా పార్టీ నాయకులు సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ అధికారులు కలిసి రైతులను మోసం చేస్తూ, రైతులు వేసుకున్న విత్తనాలు, నార్లు ఎండిపోతు రెండు కార్తులు వెళ్లిన ఇంతవరకు రైతు పంట



వేసుకోకుండా, నీటిని విడుదల చేయకపోవడం చాలా దారుణం అని, స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించడం జరిగింది. అధికారులతో మాట్లాడినప్పుడు వారు ఈ నెల 30వ తారీకు వరకు గడువు ఇవ్వడం జరిగిందని, గడువు లోపట పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేయని యెడల జిల్లా నీటిపారుదల కార్యాలయాన్ని రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి, ఏలే చంద్రశేఖర్ , బంగారపు లింగస్వామి, బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, ఎలిమినేటి వెంకటేశం, రాచకొండ కృష్ణ, ఆనంద్, పుల్లయ్య, శ్రీనివాస్, రాములు, నరసింహ, మాజీ ఉప సర్పంచ్ మత్స్యగిరి,వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు దయాకర్, నాగరాజు, కార్యదర్శి వెంకటేశం, పద్మా రెడ్డి, రామచంద్రం, రంజిత్ రెడ్డి, మహేష్, నరేందర్ రెడ్డి ,అమర్, మచ్చ గిరి, వెంకటేశం, మహేష్, స్వామి, కృష్ణ, బిక్షం, జనార్దన్ రెడ్డి, వెంకటేశం, జంగయ్య , ఐల్ రెడ్డి తదితర గ్రామాల రైతులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రిక)మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగామహిళలు, పిల్లలు, వికలాంగులు,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లా లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు.డ్రగ్స్ మూలాలను గుర్తించి,వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు,వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు.ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న



అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు.విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు.రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాలలు,కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు,కాలేజీలలో ప్రదర్శించాలని,సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు.గంజాయి,క్లోరల్



హైడ్రేట్,డైజోఫామ్,అల్ప్రాజోలం వంటి వాటి రవాణా,విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వలన్నారు.పాఠశాలలలో,కాలేజీ లలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపీ లక్ష్మీనారాయణ,రెవిన్యూ డివిజనల్ అధికారికారులు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,అటవీ శాఖ అధికారి పద్మజా,ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణు మూర్తి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సునంద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం...

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా జూన్ 25 తెలంగాణ పత్రిక మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విదంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు.జిల్లాలోని రైల్వే ,బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరిచేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో




భాగంగా మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, నర్సంపేట ఎసిపి రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

**- మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**
**- సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 25 (తెలంగాణ పత్రికకొత్తగూడెం : యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ





ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,సుజాత నగర్ ఎస్సై రమాదేవి మరియు ధన్వంతరి కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రామకోటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..







**- దుగ్గొండి సీఐ సాయిరమణ.**

నర్సంపేట జూన్ 25 తెలంగాణ పత్రిక మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని దుగ్గొండి సీఐ సాయిరమణ అన్నారు.దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో మరకద్రవ్యాలు,మత్తు పదార్థాల పట్ల ఎక్సైజ్ శాఖ, జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దుగ్గొండి సీఐ సాయి రమణ పాల్గొని మాట్లాడుతూ అపరిచితుల మాయమాటలకు లోనుకావద్దని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు లోనవకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు. సెల్ ఫోన్స్ చూడడం వల్ల విలువైన సమయాన్ని కోల్పోతారని ఈ సందర్భంగా సిఐ వివరించారు. ఎస్సై రణధీర్ మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ మోసగాళ్లు ఫోన్లకు మెసేజ్‌లు పంపుతున్నారని, మీ అకౌంట్‌కు వంద రూపాయలు పంపించామంటూ లింకులను పంపి ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని, అటువంటి లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు సూచించారు. బహుమతుల పేరుతో పలు విధాల మోసాలు జరుగుతాయని చెప్పారు.మాయమాటలకు లోవనకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, పాఠశాల ప్రిన్సిపల్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్య రంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భానోత్ రఘురాం నాయక్**

కామారెడ్డి ,జూన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా సమితి అధ్వర్యంలో కామారెడ్డి పట్టణం లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై నేటికీ 15 రోజులు అవుతున్న విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు అదేవిధంగా అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు మరియు ఖాళీగా ఉన్నట్టు టీచింగ్ పోస్టులు భర్తీ చేయడంలో విఫలం అయిందని దాంతో పాటు వర్షాకాలం విద్యార్థులకు స్థితుల వ్యవస్థలో ఉన్న భవనాలు ఉండటం వలన వర్షాకాలంలో వర్షాలు పడి పెచ్చులు ఊడి భవనాలు కారుతూ విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వేయవరించడం సరికాదని అయిన అన్నారు. వెంటనే విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సౌకర్యాలు దాంతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని. అద్దె భవనాలు నడుస్తున్న గురుకుల పాఠశాలలో సొంత భావన నిర్మించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, ఎల్ సంపత్,సనత్,కుషాల్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

# డాక్టర్ కార్తీక్ ను సన్మానించిన సోనాల మండల నాయకులు



బోథ్, జూన్ 25,తెలంగాణ పత్రిక గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించిన ఆదిలాబాద్ జిల్లా ప్రముఖ యురాలజీ స్పెషలిస్ట్ డా,, కార్తీక్ సేవలను గుర్తించి, తను చేసిన 1500 పై చిలుకు ఆపరేషన్ లు విజయవంతం గా పూర్తి అయినా సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్బంగా వారిని సోనాల మండల నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మీ సేవలు ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ నిరుపేదలు అందరికి మరింత చేరువవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ప్యాక్స్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, నియోజకవర్గ బీసీ సెల్ జూంగాలా భోజన్న, చెట్లపెల్లి సుదీర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మన మెట్పల్లి యాప్ ని ప్రారంభించిన జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్,కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి రూరల్ జూన్ 24: (తెలంగాణ పత్రిక )కోరుట్ల నియోజకవర్గం లో మన మెట్‌పల్లి యాప్ ని ప్రారంభించిన జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ,కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. జగిత్యాల జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కలిసి "మన మెట్‌పల్లి" యాప్‌ను ప్రారంభించి, యువత తీసుకున్న ఈ మంచి ప్రయత్నాన్ని ప్రశంసించారు.ఈ యాప్‌ను మెట్‌పల్లి యువత గంగుల సాయి మాధవ్, రెగుంట శరత్, కోయల్కర్ అజయ్ కుమార్, రాజోజి జయదీప్, చెర్లపల్లి యువరాజ్సంకల్పంతో అభివృద్ధి చేశారు.బస్ టైంలు, షాపులు, ఆర్డర్లు, టౌన్ మ్యాప్, ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, అప్డేట్లు అన్నీ ఒకేచోట! లభిస్తాయి. గూగుల్ ప్లే స్టోర్లో మన మెట్పల్లి యాప్, గూగుల్ ప్లే స్టోర్ లో మన మెట్టుపల్లి యాప్ అందుబాటులో ఉంది.త్వరలో మరిన్ని ఫీచర్లు రాబోతున్నాయి. ఈ క్రింది లింక్ ద్వారా అప్లికేషన్ డౌన్ లోడ్ చెసుకోవచ్చుని తెలిపారు.

## కంపెనీ ముందు నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు



చిన్న శంకరంపేట జూన్ 25 (తెలంగాణ పత్రిక ) కంపెనీ నిర్మించొద్దంటూ గ్రామ ప్రజలు గేటు ముందు నిరసన వ్యక్తం చేసిన సంఘటన చోటుచేసుకుంది. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం చందంపేటలో నూతనంగా నిర్మిస్తున్న కంపెనీ పనులను బుధవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలో కూడా గ్రామస్థులు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసి డీఎల్పీఓకు వినతి పత్రం అందజేశారు. నేడు ఫ్యాక్టరీ యజమాన్యం పనులు ప్రారంభించగా గ్రామస్థులు అడ్డుకొని గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న కంపెనీతో ఇబ్బందులు వేయలేకపోతున్నామని మరొక కొత్త కంపెనీ నిర్మిస్తే మా గ్రామం వల్లకాడవుతుందని అధికారులు స్పందించి కంపెనీ నిర్మాణ పనులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు ఉన్నారు.

## నేడు మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం అందరూ పాల్గొనాలి



### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జూన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా జూన్ 26 వ తేదీన జరుపుకోవడం జరుగుతుంది.ఇందులో భాగంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు 26 వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలో నీ సీఎస్ఐ చర్చ్ నుండి కళాభారతి వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు పాల్గొన్నారు

## బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పూర్తి చేయాలని బిజెపి రాస్త రోకో

కామారెడ్డి, జోన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ స్థాయిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండలంలో మధ్యంతరంగా నిలిపివేసిన సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని బిచ్కుంద మండల అధ్యక్షులు శెట్పలి విష్ణు మాట్లాడుతూ బిచ్కుంద మండలంలో బుధవారం బస్టాండ్ చౌరస్తాలో రాస్తా రోకో నిర్వహించారు ఇట్టి రాస్తారోక నిర్వహిస్తామని తెలిసి రెండు జెసిబి లతో బిచ్కుందలో చాలా రోజుల నుండి నిలిపివేసిన సెంట్రల్ లైటింగ్ పనులను స్టార్ట్ చేసిన అధికార పార్టీ ఎమ్మెల్యే, నాయకులు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ నిర్లక్ష్యం చేస్తున్నాయి

### -మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

నంగునూరు, జూన్ 25 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులకు తీవ్ర నష్టం చేయడంతో పాటు ఆయిల్ పామ్ సాగును నిర్లక్ష్యం చేస్తున్నాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వంలో రూ.300కోట్లతో ఫ్యాక్టరీని మంజూరు చేసామన్నారు. రైతులకు లాభదాయకమైన పంటలు పండాలని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిద్ధిపేట జోన్ లో రూ.300 కోట్లతో ఆసియా ఖండంలోనే పెద్దదన్నారు. ఆయిల్ తయారు చేసి ప్యాకింగ్ వరకు ఇక్కడే ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్ నుండి నీళ్లు అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది 10కోట్ల లీటర్ల నీరు సరఫరా అవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ ఈ ప్రాంతానికి వచ్చిందన్నారు. కరువు ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు కెసిఆర్ వల్లనే సాధ్యం అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ను నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఎక్కడ ఆయిల్ పామ్ సాగు చేయలేదని చెప్పారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు కు సహకరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ దేశంలోని రైతులను చిన్నచూపు చూస్తున్నదన్నారు. బీజేపీ మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసురు పోసుకుందన్నారు. కార్పొరేట్లకు న్యాయం చేయడానికి దిగుమతి సుంకం తగ్గించి రైతులకు అన్యాయం చేసిందన్నారు. ప్రతి ఏడాది లక్ష కోట్ల ఆయిల్ ను మనం దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. తక్షణమే తగ్గించిన



సుంకాన్ని కేంద్రం యథాస్థానానికి తేవాలని కోరారు. ఈ కంపెనీకి అవసరమైన నాలుగు మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయడానికి ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. మరో 40 రోజుల్లో ఈ కంపెనీ ప్రారంభం అవుతుందన్నారు. రైతులకు ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే రిఫైనరీ ప్యాకింగ్ యూనిట్ కి టెండర్ పిలిచి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఈ ఫ్యాక్టరీ వల్ల యువతకి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.

# ప్రభుత్వ విద్యను విద్వంసం చేసే విధానాలను ప్రతిఘటించండి

### - జూన్ 27న హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి!!

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 25 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను నిరసిస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 27న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సిద్ధిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సర్కిల్ సిద్ధిపేటలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ కమిటీ సిద్ధిపేట జిల్లా భాగస్వామ్య సంఘాల బాధ్యులు, దామెర రాజయ్య, చిట్యాల విజయేందర్ రెడ్డి, కిష్టయ్య, సుంచు నరేందర్, తిరుపతి రెడ్డి, పి డి ఎస్ యూ బాధ్యులు శ్రీకాంత్ లు మాట్లాడుతూ నిర్బంధ, ఉచిత పాఠశాల విద్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయని. ఒక విధానంగా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి ప్రజలకు విద్యను దూరం చేసే ప్రైవేటు, కార్పొరేటు విద్యను ప్రోత్సహిస్తూ ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం 2014 సం?లో బడ్జెట్లో విద్యకు 6 శాతం నిధులు కేటాయిస్తే 2025లో 2,5 శాతానికి తగ్గించిందని, కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో విద్యారంగానికి బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తానని చెప్పి గత రెండు బడ్జెట్లలో కేటాయించినది 7.6 శాతంకు మించ లేదని ఫలితంగా అన్ని స్థాయిలలో ప్రభుత్వ విద్య జలహీన పడుతున్నదని అన్నారు. పాఠశాల విద్యను తీసుకుంటే విద్యార్థుల సంఖ్యను పెంచాలని చేపట్టిన బడిబాట ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బడిబాట కార్యక్రమం నడుస్తుండగానే ఇంకొకవైపు సంవత్సరానికి సుమారు 2 లక్షల మంది విద్యార్థులు



ప్రభుత్వ పాఠశాలలో తగ్గిపోతున్నారని... దీనికి ప్రధానమైన కారణాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికీ ప్రాథమిక పాఠశాలలలో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యకు ఒక ప్రణాళిక లేదన్నారు. ఐదుగురు టీచర్లకు బదులు ఒకే టీచర్ ఉన్న పాఠశాలలు 4235. ఇద్దరు లేదా ముగ్గురు టీచర్లు ఉన్న పాఠశాలల సంఖ్య 14,973, ఐదు గదులు ఉండవలసిన చోట మూడు కన్నా తక్కువ గదులు ఉన్న పాఠశాలలు 12760. ఇది చాలదన్నట్టు పోయిన మే నెలలో విద్యాశాఖ పంపించిన ఉత్తర్వుల ప్రకారం 60 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఇద్దరి కంటే ఎక్కువ టీచర్స్ ని ఇచ్చేది లేదని తెగేసి చెప్పిందని. పాఠశాలల్లో ఒక ప్రణాళిక ప్రకారం బోధన జరుగుతుందా లేదా చూసుకోవడానికి కావలసిన విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని... రాష్ట్రంలోని 33 జిల్లాలకు 26 జిల్లాలలో డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే 612 మండలాలకు 596 మండలాల్లో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక లెక్క ప్రకారం ఉపాధ్యాయులను తయారు చేసే డైట్ కళాశాలలో 206 పోస్టులకు 189 పోస్టులు ఖాళీగా ఉన్నాయి అలాగే పాఠ్యప్రణాళిక, పాఠ్యాంశాలను తయారు చేసే ఎస్సీఈఆర్టీలో 95 పోస్టులకు 94 ఖాళీగా ఉన్నాయని తెలిపారు. (ప్రైవేటు కార్పొరేటు పాఠశాలల దోపిడి ఎటువంటి నియంత్రణ లేకుండా నిరాటంకంగా కొనసాగుతున్నదని..ఈ కారణాల వలన ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు అడుగంటిపోయి తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందనే విశ్వాసం పోయిందన్నారు. ఫలితంగా జీరో ఎన్రోల్మెంట్ స్కూల్స్ ఏర్పడి ప్రతి సంవత్సరం సగటున 2000 వరకు స్కూలు మూతపడుతున్నాయని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో విద్యాశాఖకు అధిక శాతం కేటాయించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అజీజ్, శివాజీ, కనకయ్య, చంద్ర భాను, కే.రాములు, మల్లయ్య, శ్రీనివాస్, మనిష్ కుమార్, సత్తయ్య,పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ కుమార్, నిఖిత్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

రెబ్బెన జూన్ 25 (తెలంగాణ పత్రిక): గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందికి గత 4 నెలల నుండి 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్ అధ్యక్షతన రెబ్బెన మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అనంతరం ఎంపీడీవో శంకరమ్మకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో సుమారు 4 నుండి 6 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు వెంటనే చెల్లించాలని అలాగే జులై 9న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగేదేశ దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,రాష్ట్రంలో 2023 జులై,ఆగస్టు నెలలో కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయటం జరిగిందని, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నాడు సమ్మె విరమించటం జరిగిందని అన్నారు.అప్పుడు ప్రభుత్వం కార్మికులందరికి జీవిత బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పిస్తామని మెమో నెం.4978/సిపిఆర్%డ% ఆస్ఇ/డి2/2019-1, తేది: 14.08.2023 నాడు మెమో అన్ని జిల్లాల డిపిఓ గారలకు పంపించటం జరిగిందని,కానీ నేటికి అనేక జిల్లాల్లో జీవిత బీమా సౌకర్యం కల్పించకపోవటంతో జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ట్రాక్టర్ మరియు ఇతర ప్రమాదాల్లో కార్మికులు మరణించటం జరిగిందని,కానీ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి బీమా సౌకర్యం అందలేదని అన్నారు.అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్కలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జి.ఓ.నెం.51




సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉ ద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, కార్మికులందరికి ఇయస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామ పంచాయితీ అవసరణ ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలని, ట్రాక్టర్ డ్రైవర్లందరికి పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతల యూనిఫాం, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(%ూ×ుఖజ%) మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్,ప్రధాన కార్యదర్శి రత్నం దేవాజి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, సుధాకర్, నాయకులు శంకర్, సునీల్, లక్ష్మి,అన్నజీ,ప్రవీణ్, రాజేశ్వరి, శ్రీనివాస్, దశరథం, మల్లేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీని సందర్శించిన కలెక్టర్

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 25 (తెలంగాణ పత్రిక): సిద్ధిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ కే. హైమావతి బుధవారం సందర్శించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఛాంబర్ లో కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తో కాలేజ్ లో వైద్య కోర్సుల వివరాలు, విద్యార్థులకు బోధించడానికి అవసరమైన పరికరాలు, ప్రాక్టికల్స్ చేయడానికి ల్యాబ్ లు, సెక్యూరిటీ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం చూసి కాలేజీలోని వివిధ విభాగాలు, ల్యాబ్ లు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం, మరియు మూడో సంవత్సరం లెక్చర్ గ్యాలరీలలో విద్యార్థులతో మాట్లాడి ర్యాగింగ్ చేస్తున్నారా,



యాంటీ ర్యాగింగ్ కమిటీలు వేశారా, కెరీర్ కౌన్సిలింగ్ ఇస్తున్నారా అని అడిగి తెలుసుకుని జూనియర్లను ర్యాగింగ్ చేయరాదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పేపర్ మీద కంప్లైంట్స్ రాసి కంప్లైంట్ బాక్స్ లో వేయాలని సూచించారు.



అలాగే మంచిగా చదివి పిజీలు సూపర్ స్పెషాలిటీ కోర్సులు చదివి ప్రజలకు మంచి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ అన్నపూర్ణ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.